మనం అనంతపురం
శుక్రవారం | 5 | జనవరి | 2018 | పేజీలు : 16



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ స్వరూప

అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధే టీడీపీ ధ్యేయం

- మేయర్ స్వరూప

16లో

జనం లేని జన్మభూమి

- గ్రామసభలకు మిశ్రమ స్పందన
- అధికారులను నిలదీస్తున్న ప్రజలు
- సమాధానం చెప్పలేక నీళ్లు నములుతున్న వైనం
- మూడు రోజులుగా ఇదే తంతు

జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. ఈ నెల 2 నుంచి ప్రారంభమైన ఐదో విడత కార్యక్రమం గురువారానికి మూడో రోజుకు చేరింది. జిల్లా వ్యాప్తంగా జన్మభూమి గ్రామసభలు జరుగుతుండగా, కొన్ని చోట్ల మిశ్రమ స్పందన లభిస్తోంది. మరికొన్ని చోట్ల జనం లేక సభలు వెలవెలబోతున్నాయి. జనం వచ్చిన చోట మాత్రం అధికారులను నిలదీస్తున్నారు. ప్రధానంగా పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా ఇళ్లు, రైతు రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ గురించే జనం నిలదీస్తూ, నిరసన తెలుపుతున్నారు. దీంతో పోలీస్ బందోబస్తు మధ్య జన్మభూమి సభలు నిర్వహించాల్సి వస్తోంది.

(అనంతపురం, మనం బ్యూరో)


కంబదూరు మండలం కర్తనపర్తిలో నిర్వహించిన జన్మభూమిలో కుర్చీలతో దాడులు చేస్తున్న గ్రామస్తులు (ఫైల్)

వివరాలు 2 లో..

హైకోర్టు ఆదేశాలతో హంద్రీనీవా పనులు పునఃప్రారంభం

- అడ్డగించిన రైతులు
- సర్దిచెప్పిన అధికారులు

పుట్టపర్తి, జనవరి 4 మనం న్యూస్: హంద్రీనీవా కాలువ నిర్మాణంలో బాగంగా పట్టపర్తి పట్టణ సమీపంలోని 9వ ప్యాకేజీలో పెండింగ్‌లోవున్న కాలువ పనులు హై కోర్టు దేశాలతో పునఃప్రారంభం అయ్యాయి. గురువారం ఉదయం ఇన్‌చార్జ్ ట్రైనీ కలెక్టర్ వెంకటేశ్వర్, కదిరి ఆర్‌డిఓ రామ్మోహన్‌లు కాలువ పనులు ప్రారంబానికి పోలీస్ బందోబస్తుతో తరలిరాగా భూములు కోల్పోయే రైతులు పనులను అడ్డగించారు. 9వ ప్యాకేజీలో సంబందిత రైతుల భూమి 14.60 ఎకరాలలో దాదాపు 500 మీటర్ల పొడవు కాలువ నిర్మాణం జరుగుతోంది. ఈ భూమికి ప్రభుత్వం ఇచ్చే పరిహారం తమకు సమ్మతం కాదని, తమభూమికి సమీపానగల భూముల మార్కెట్‌ధరను తమకు ఇవ్వాలని బాధిత రైలులు ముమ్మనేని వెంకట్రాముడు, కిష్టప్ప, శ్రీనివాసులు తదితరులు హై కోర్టును ఆశ్రయించారు. ఈ భూ వివాదం కోర్టులో వుండగా భూమికి ఇరువైపులా కాలువ నిర్మాణం పూర్తికాగా ఇక్కడ నిర్మాణం జరుగలేదు. ఐదు నెలల క్రితం రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పోలీస్‌శాఖ సహకారంతో కాలువ పనులకు శ్రీకారం చుట్టగా రైతులు పనులను అడ్డగించి మైకోర్టునుంచి పనులను ఆపివేశారు. శ్రీశైలం నుంచి కృష్ణాజలాలు కుప్పంకు వెళ్లడానికి ఇక్కడ

మిగతా 2లో...


పనులను అడ్డగిస్తున్న రైతులు

రాష్ట్ర అభివృద్ధికి సీఎం కృషి


సభలో మాట్లాడుతున్న మంత్రి కాలవ

- జన్మభూమి కార్యక్రమం చేపట్టడం గొప్ప ఆలోచన
- దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ముఖ్యమంత్రిని కొనియాడిన మంత్రి కాలవ శ్రీనివాసులు


8లో

జనం లేని జన్మభూమి

అనంతపురం, జనవరి 4, మనం బ్యూరో: జిల్లాలో మూడ్రోజులుగా జరుగుతున్న జన్మభూమి సభల్లో అధికారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. గతంలో తామిచ్చిన అర్జీలు ఏమయ్యాయంటూ ఎక్కడికక్కడ జనం నిలదీస్తున్నారు. అయితే వారికి అధికారులు సరైన సమాధానం చెప్పకపోవడంతో వారిలో అసహనం, ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఏం సాధించారని మళ్లీ మా ఊరికొచ్చారంటూ జనాలు నిలదీస్తుండడంతో గ్రామసభల నిర్వహణ తలనొప్పి వ్యవహారంగా మారింది.

తొలి రోజు అలా..

జన్మభూమి కార్యక్రమం తొలిరోజు(మంగళవారం) ఓబుళదేవరచెరువు మండలం బసప్పగారిపల్లి గ్రామస్తులు తాగునీటి కోసం జన్మభూమి అధికారుల బృందాన్ని నిలదీశారు. తుమ్మలకుంట్లపల్లి గ్రామానికి బయలుదేరిన అధికారుల వాహనాలను పై గ్రామస్తులు అడ్డుకుని తమ నిరసన తెలిపారు. గోరంట్ల మండలం గంగంపల్లిలో జరిగిన సభలో కొండ్రెడ్డిపల్లి వాసులు అధికారులను నిలదీశారు. పరిగి మండలం ఊటుకూరులో ఎంపీటీసీ భర్త వ్యవహార శైలిపై ఆ గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు. పింఛన్ల పంపిణీలో తమకు అన్యాయం చేస్తున్నారంటూ అదే మండలం ఎర్రగుంట్ల వాసులు అధికారులను అడ్డుకున్నారు. గుత్తి మండలం చట్నేపల్లిలోనూ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ను అక్కడి జనం నిలదీశారు. ఇతర ప్రాంతాల్లోనూ అక్కడక్కడ అధికారులను ఆయా ప్రాంత వాసులు అడ్డుకొని నిరసన తెలిపారు.



సెట్టూరు మండలం కైరేవులో నిర్వహించిన జన్మభూమిలో పోలీసులను నిలదీస్తున్న గ్రామస్తులు

మలి రోజు...

రెండో రోజైన(బుధవారం)న కూడా జిల్లా వ్యాప్తంగా నిరసనలు, నిలదీతలు కొనసాగాయి. గాండ్లపెంట మండలం వేపరాల, నల్లచెరువు మండలం పి.కొత్తపల్లిలో అర్హులకు పక్కా ఇళ్లు మంజూరు కాకుండా జన్మభూమి కమిటీ సభ్యులు అడ్డుకుంటున్నారంటూ ఆయా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభలు జరగకుండా అడ్డుకున్నారు. అమరాపురం మండలం అల్లాపల్లి సభలో వైఎస్సార్‌సీపీ నాయకులు అధికారుల తీరును తప్పుబడుతూ నిరసన చేశారు. మడకశిర మండలం ఆమిదాలగొంది కాంగ్రెస్, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. సోమందేపల్లి మండలం తుంగోడు, గోరంట్ల మండల కమ్మవారిపల్లి, బొమ్మనహాళ్ మండలం కురవపల్లి, కణేకల్లు మండలం సొల్లాపురంలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. కంబదూరు మండలం కర్తనపర్తిలో టీడీపీ నాయకుల మధ్య రచ్చ సాగింది. వారి తీరు చూసి జనం తిరగబడ్డారు. మాటామాటా పెరిగి కుర్చీలు గాల్లోకి లేచాయి.

మూడో రోజూ ఇలా...

మూడో రోజు(గురువారం) కూడా జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ నిరసన ఎదురైంది. రోడ్డు సమస్య గురించి పుట్టపర్తి మండలం జగరాజుపల్లి గ్రామస్తులు జన్మభూమి అధికారులను అడ్డుకున్నారు. పుట్టపర్తి సభలో తప్పుడు సమాచారం ఇవ్వడంపై అధికారులను కౌన్సిలర్ నిలదీశారు. అమడగూరులో జన్మభూమి సభను స్థానిక ప్రజాప్రతినిధులు బహిష్కరించారు. హిందూపురంలో సమస్యలపై కౌన్సిలర్లు నిలదీశారు. తలుపుల మండలంలో నిర్వహించిన జన్మభూమి సభలో రేషన్‌కార్డుల కోసం నిరసన తెలిపారు. కళ్యాణదుర్గం ప్రాంతంలోని మానిరేవు, గోళ్లలో జరిగిన జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులపై జనం తిరగబడ్డారు. శెట్టూరు మండలం చెర్లోపల్లిలో వైఎస్ఆర్‌సీపీ, కాంగ్రెస్ నాయకుల నిలదీతతో సభ నుంచి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి అర్ధాంతరంగా వెళ్లిపోయారు. కైరేవులోనూ అధికారులకు నిరసనల సెగ తగిలింది. బ్రహ్మసముద్రం మండలం పిల్లలపల్లిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరాపురం మండలం బసవపల్లిలో అధికారులకు స్థానికుల నుంచి చుక్కెదురైంది. కూడేరు మండలం ముద్దలాపురం గ్రామంలో జరిగిన సభలో ప్రభుత్వ చీఫ్ విప్ పయ్యావుల కేశవ్ ఎదుట సమస్యలపై అధికారులను ప్రజలు నిలదీశారు. ఇలా ఏదో ఒక ప్రాంతంలో అధికారులను, ప్రజాప్రతినిధులను సమస్యలపై ప్రజలు నిలదీస్తూ.. నిరసనలు తెలుపుతున్నారు.

గత అర్జీలు ఏమయ్యాయో..?

టీడీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో నాలుగు విడతలుగా జన్మభూమి–మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ సమస్యలకు సంబంధించి ఇచ్చిన అర్జీలు ఏమయ్యాయో కూడా అంతుబట్టడం లేదని బాధితులు వాపోతున్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా ఇళ్లు, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా తదితర అంశాలపైనే ఎక్కువగా వచ్చాయి. ఆ విధంగా నాలుగు విడతల జన్మభూమిలోనూ లక్షలాది దరఖాస్తులు వచ్చాయి. అయితే అందులో పరిష్కారమైంది కేవలం 30 నుంచి 40 శాతం మాత్రమేనని ఆరోపణలు ఉన్నాయి. మిగిలిన అర్జీలు ఏమయ్యాయో, అవి ఏ దశలో ఉన్నాయో కూడా అంతుబట్టడం లేదు.

జన్మభూమి కమిటీ సభ్యులపై నిరసన

జిల్లా వ్యాప్తంగా జన్మభూమి కమిటీ సభ్యుల తీరుపైనే ఎక్కువగా జనం నిరసన వ్యక్తం చేస్తుండడం గమనార్హం. సంక్షేమ పథకాలు అమలులో జన్మభూమి కమిటీ సభ్యుల జోక్యం ఎక్కువైపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని అర్హతలు ఉన్న వారికి కాకుండా తమకు అనుకూలమైన వారితో పాటు తమ పార్టీకి చెందిన కార్యకర్తలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. అధికారులు ఉండి కూడా జన్మభూమి కమిటీ సభ్యుల ముందు ఎందుకూ పనికి రాని వారుగా మిగిలిపోతున్నారని తెలుస్తోంది. పార్టీలకతీతంగా అర్హత కలిగిన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందితేనే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని పరిశీలకులు అంటున్నారు.

చంద్రన్న బీమా ద్వార ప్రజలకు లబ్ది

– పౌష్టికాహారాన్ని రపతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి


– జన్మభూమికార్యక్రమంలో అబ్జర్వర్, ఎడిఎ రవికుమార్

గోరంట్ల, జనవరి4 మనంన్యూస్: చంద్రన్న బీమా ద్వారా ప్రజలకు మంచి లబ్దిచేకూరుతుందని దీనిపై అధికారులు ప్రజాప్రతినిదులు ప్రజలకు అవగాహన కల్పించి లబ్దిచేకూరేలా కృషిచేయాలని స్టేట్ అబ్జర్వర్, అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ పేర్కొన్నారు. గురువారం మంలంలోని గోనివారిపల్లి గ్రామంలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల నిర్మాణం చంద్రన్న బీమా పథకం, విద్యార్థులకుస్కాలర్‌షిప్, అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రత, రుణమాఫీ త దితర వాటిని ప్రజలకు అందుతున్నాయాలేదనా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎంత మందికి లబ్దిచేకూరింది తదితర వివరాలను ఆరాతీసారు. 18నుండి 70 సంవత్సరంలోపు వారు చంద్రన్న బీమానుసద్వినియోగం చేసుకోవాలని ఇది దేశంలోనే మంచి సులభతరంగాప్రమోద బీమా చేకూరు పథకమన్నారు. అంగన్‌వాడీలు పౌష్టికాహారాన్ని గర్బిణీలు, బా లి ంతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వచ్ఛభారత్ పథకం కింద మంజూరు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద నిర్మించి బహిరంగ మల విసర్జనను నిర్మూలించాలన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాల పై క్షుణంగాపరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ రవి, ఎంపిడిఓ ఆజాద్, ప్రత్యేకాదికారి రత్నం, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ ఓబులేషు, మండల వ్యవసాయాధికారిణి, విజయభారతి, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

హై కోర్టు ఆదేశాలతో హంద్రినీవా పనులు పునఃప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

పనులు పూర్తి కావాల్సిఉండగా ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబంధితఅధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో అధికారులు హై కోర్టుద్వారా పనులు చేయడానికి ఉత్తర్వులతో వచ్చారు. డిసెంబర్ 29వ తేదీ హై కోర్టు దేశాలను జారీ చేయగా సంబందిత అధికారులు సమయం చూసుకొని గురువారం హడావుడీగా పనులు చేపట్టడానికి పోలీస్‌బందోబస్తుతో యంత్రాలతో తరలిరాగా బాధిత రైతులు అధికారులు శైలిపై ఆందోలన వ్యక్తం చేశారు. ఈ నెల 5వ తేదీ నుండి దాదాపు 10 రోజుల పాటు కోర్టుకు సెలవులు వుండగా ఈసమయంలో పనులు చేపట్టడానికి అధికారుల ముందుకు రావడం సమంజసం కాదని తమకు సరైన పరిహారం ఇచ్చి పనులు చేసుకోవచ్చునని రైతులు అధికారులను కోరారు. కాలువ నిర్మాణంలో బాగంగా తమ భూమికి తూర్పువైపున గల భూములకు అధిక పరిహారం ఇచ్చి తమకు ఎకరాకు రూ.23లక్షలు మాత్రమే ఇస్తామనడం సమంజసం కాదని కోర్టునుండి తాము ఛేదించే దాక పనులు చేయరాదని అధికారులను అడ్డగించారు. ఈ విషయంపై ట్రైనీ కలెక్టర్ వెంకటేశ్వర్, కదిరి ఆర్‌డిఓ రామ్మూహన్‌లు మాట్లాడుతూ హై కోర్టు ఆదేశాల మేరకు తాము కాలువ పనులు చేపట్టడానికి వచ్చామని, మీకు రావాల్సిన పరిహారం మీ కాతాలతోపాటు కోర్టు పరిదిలో ప్రభుత్వం జమచేసిందని పనులు



ఆర్‌డిఓతో మాట్లాడుతున్న రైతులు

జరుగుతూవుండగానే మరింత పరిహారం కోసం మీరు కోర్టులో వాదించుకోవాలనిసూచించారు. ప్రభుత్వం, కోర్టు ఆదేశాల మేరకు తాము పనులను చేపట్టదలిచామని, మీరు పనులను అడ్డుకోరాదని సూచించారు. బాదిత రైతులతో దాదాపు రె ండు గంటలపాటు చర్చించి అధికారులు పోలీసుల సహకారంతో పనులను ప్రారంభించగా రైతులు యంత్రాలను అడ్డుకున్నారు. పనులను అడ్డుకోబోయిన రైతులను పోలీసులు అక్కడినుంచి తరలించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పీ రామవర్మ, ఇరిగేషన్ ఎఇ శ్రీనివాసులు, ఇఇ విశ్వనాథమ్, తహశీల్దార్ సత్యనారాయణ, పుట్టపర్తి, పుట్టపర్తి అర్బన్, కొత్తచెరువు సిఐలు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఆర్‌డిఓ

అక్రమ తవ్వకాలను అరికట్టాలి

కళ్యాణదుర్గం, జనవరి 4, మనం న్యూస్: పట్టణ సమీపంలో వెలసిన అక్కమాంబ కొండలో జరుగుతున్న అక్రమ తవ్వకాలను అరికట్టాలని ఆలయ అర్చకులు, వైఎస్సార్సీపీ నాయకులు డిమాండ్ చేశారు. అక్రమ తవ్వకాలను వ్యతిరేకిస్తూ గురువారం స్థానిక రెవెన్యూ డివిజనల్ ఏఓ రవీంద్రకు వినతి పత్రాన్ని అందజేశారు. వైఎస్సార్సీపీ నాయకులు జయరాంపూజారీ, దాదా ఖలందర్, అర్చకులు పూజారి నాగప్ప, బొమ్మన్న, మల్లికార్జున, రత్నమ్మ తదితరులు అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. గత 15రోజులుగా కొండను యథేచ్ఛగా తవ్వేస్తున్నారని విన్నవించారు. భూగర్భ జలశాఖ అనుమతి లేకుండా, ఆలయకమిటీ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తవ్వకాలు చేపట్టడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. మున్సిపల్ కమీషనర్, తహశీల్దార్‌లను ప్రశ్నిస్తే పేదలకు ఇంటి స్థలాలు కేటాయించేందుకు కొండప్రాంతాన్ని చదును చేస్తున్నట్లు తప్పించుకునే సమాధానాలు ఇస్తున్నారని వాపోయారు. కొండప్రాంతంలో పేదలకు ఇంటిపట్టాలు అందిస్తే ఆప్రాంతం అనువైనది కాదని తెలియచేశారు. యంత్రాలతో జోరుగా తవ్వకాలు సాగిస్తున్నా వాటిని అడ్డుకట్టవేసే నాథులే కరవయ్యారన్నారు. ఇదివరకే అడ్డుకునేందుకు ప్రజాసంఘాలు,ఆలయధర్మకర్తలు, అర్చకులు ప్రయత్నించినా ఫలితం లేదన్నారు. అక్రమతవ్వకాలను వెంటనే నిలుపుదల చేసి వాస్తవాలను బయటపెట్టాలని కోరారు. ఈ తంతు ఇలాగే కొనసాగితే అక్కమాంబ ఆనవాళ్ళు సైతం కనుమరగయ్యే అవకాశాలున్నాయన్నారు.



ఏఓకు వినతి పత్రం అందజేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు , అర్చకులు

సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో అమలుకావాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



జన్మభూమిలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ఎమ్మెల్యే ఉన్నం

కళ్యాణదుర్గం, జనవరి 4, మనం న్యూస్: ప్రజా సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో అమలు కావాలని, ఆదిశగా అధికారులు పనిచేయాలని ఎంఎల్ఏ ఉన్నం హనుమంతరాయచౌదరి సూచించారు. గురువారం పట్టణంలోని 10,11 వార్డులలో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కిరామలక్ష్మి గోవిందప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటేశులు, సివిల్ సప్లై డి.టీ విజయలక్ష్మి, తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. పథకాల అమలు, జన్మభూమి-మాఊరు ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రజలకు తెలియచేశారు. ముఖ్యమంత్రి సందేశాన్ని చదివిన అనంతరం ప్రజా సమస్యలు, అభివృద్ధి సంక్షేమంపై మాట్లాడారు. ఇదివరకు ఆయా వార్డుల్లో ఏఏ అభివృద్ధికార్యక్రమాలు జరిగాయి..? ఇంకా ఏ పనులు చేపట్టాల్సి ఉందన్న విషయాలను క్షుణ్ణంగా వివరించారు. మున్సిపాలిటి అయిన తరువాత పట్టణంలో చేపట్టిన తాగునీరు, వీధిదీపాలు, సీసీరోడ్లు, డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో సమకూర్చినట్లు ఎంఎల్ఏ తెలియచేశారు. ఎన్‌టీఆర్ పక్కాగృహాలు, రేషన్‌కార్డులు, పెన్షన్లు, నిరుపేదలకు అందకుంటే ఫిర్యాదు చేయాలన్నారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ఈ పథకాలు అందేలా చర్యలు చేపడతామన్నారు. అనంతరం ప్రభుత్వం ఇదివరకు ప్రజల శ్రేయస్సు కోసం అమలు చేసిన పథకాలను తెలియచేశారు. రూ.1000 ఫించన్, బియ్యం, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు, బీసీలకు 50శాతం సబ్సీడీరుణాలు, రైతు రథం క్రింద రైతులకు సబ్సీడీతో ట్రాక్టర్లు, స్ప్రేయర్లు, పైపులు, డ్రిప్పు పరికరాలు, 90 శాతం సబ్సీడీతో అందజేసిందని సూచించారు. ఇలా అన్ని రంగాల వారికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అని చెప్పారు. అనంతరం అధికారులు ప్రజా సమస్యలపై చర్చించి ప్రజల వద్ద నుండి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు. వాటిని వెంటనే ఆన్‌లైన్‌లో పొందుపరిచి ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి పంపారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటసుబ్బయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ వైపీరమేష్,దొడగట్ట నారాయణ, కో-ఆప్షన్ సభ్యులు మురళి, కౌన్సిలర్లు అబ్బుల్‌రహీం, నాగరాజు నూర్‌మహ్మద్, సర్మస్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌పుట్ సబ్సిడీ అందలేదని రైతుల ఆందోళన

అధికార , పాలకపక్షంపై మండిపడ్డ రైతన్నలు

వారంలోగా అందిస్తామని అధికారుల హామీ

కళ్యాణదుర్గం, జనవరి 4, మనం న్యూస్: ఇన్‌పుట్ సబ్సీడీ అందలేదని కొండాపురం గ్రామ రైతులు అధికారుల తీరుపై మండిపడ్డారు. గురువారం కొండాపురం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో గందరగోళం సృష్టించారు. సర్పంచ్ అనీల్‌చౌదరి ఆధ్వర్యంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ చౌలం మల్లికార్జున, మార్కెట్‌యార్డు చైర్మన్ రామాంజినేయులు, జీడ్పీటీసీ కొల్లాపురప్ప, ఎంపీపీ మంజులాకొల్లప్ప, తహశీల్దార్ శ్రీనివాసులు తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఇన్‌పుట్ సబ్సీడీ కోసం గత ఆరునెలలుగా వ్యవసాయశాఖ అధికారుల చుట్టు ప్రదిక్షణలు చేస్తున్న ఫలితం లేదని వెంకటేశులు, శ్రీనివాసులు, ముత్యాలప్ప గోవిందు, రమేష్ తదితరులు మండిపడ్డారు. ఏఓ జగదీష్ పనితీరుపై తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. ఎంపీఈఓ , ఎఈఓ, ఏఓ, ఏడీఏ చుట్టు అనేక సార్లు తిరిగినా మాగోడును పట్టించుకోలేదని మండిపడ్డారు. ఒకానొకదశలో పలువురు రైతులు అధికారుల పనితీరుపట్ల అసహనంగా మారట్లాడారు. తహశీల్దార్ శ్రీనివాసులు, ఏఓ శ్రవణ్‌లు జోక్యం చేసుకుని వారం రోజుల్లో అర్హతగల ప్రతి రైతుకు ఇన్‌పుట్‌సబ్సీడీ తమ ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు చేపడతామని తెలియచేశారు. మాజీ ఎంపీపీ మల్లికార్జున రైతులను సమదాయించే ప్రయత్నం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని అధికారులు సజావుగా నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న మౌలిక సదుపాయాలు, అభివృద్ధి సంక్షేమాలపై చర్చించారు. ఇటీవల గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియచేశారు. అయితే ఇన్‌పుట్ సబ్సీడీ, రుణమాఫి, రేషన్‌కార్డులు, ఫించన్లు, పక్కాగృహాలు, ఇంటిపట్టాలు, వ్యక్తిగత మరుగుదొడ్లకు సంబంధించిన సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు సంబంధించిన 40 ఫిర్యాదులను అందజేశారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలు, ఫిర్యాదులను ప్రత్యేక పరిగణనలోకి తీసుకుని ఆన్‌లైన్లో నమోదు చేసి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ రంగనాథ్, రూరల్ ఎస్ఐ నబీరసూల్, నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు



సంక్రాంతి కానుకలు అందజేస్తున్న చౌలం మల్లికార్జున

మహిళా పోలీసు వాలంటరీపై దాడి

తక్కువ తూకాలపై ప్రశ్నించినందుకు
రేషన్ డీలర్ దౌర్జన్యం
పోలీసులకు ఫిర్యాదు

పెనుకొండ, జనవరి 04 మనం ప్రతినిధి: చౌకధరల దుకాణంలో వెయింగ్ మిషన్‌పై గోనె సంచి ఉంచి తూకాల్లో మోసం చేయడం పై కార్డుదారు ప్రశ్నించినందుకు డీలర్‌తో సహా కుటుంబం మొత్తం మహిళపై దాడి చేసి గాయపవని సంఘటన పెనుకొండ మండలం మునిమడుగు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. బాధితురాలి కథనం మేరకు మునిమడుగు గ్రామానికి చెందిన లక్ష్మినరసమ్మ అనే మహిళ ఇటీవల పోలీసు మహిళ వాలంటరీగా చేరింది. భర్త మల్లిఖార్జున దివ్యాంగుడు కావడం వల్ల కుటుంబ బాధ్యత తనే నిర్వర్తిస్తోంది. ఈనేపథ్యంలో గురువారం ఉదయం స్థానికి చౌకధరల దుకాణం లో బియ్యం, చంద్రన్న సంక్రాంతి కానుకల సంచిన తీసుకోడానికి వెళ్లింది. ఈసందర్భంలో తుకాల యంత్రంలో బియ్యం గోనేసంచి ఉంచి తక్కువగా బియ్యాన్ని డీలర్ తూచారు. దీంతోతనకు ఒక కిలో బియ్యం తక్కువగా వస్తాయని సంచి తీసి బియ్యం తుకం వేయాలని కోరింది. దీంతో కోపోద్రికుడైనా స్టోర్ డీలర్ మరియు కుటుంబసభ్యులైన అనిత, వెంకటలక్ష్మమ్మ, కోనమ్మ, ఆంజినేయులు, అక్కమ్మలు అసభ్యపద జాలంతో దూషిస్తూ లక్ష్మినరసమ్మపై దాడికి దిగారు. ఈ దాడిలో లక్ష్మినరసమ్మ మోడపైన, ఎడమ కన్ను పక్కన చిన్న, చిన్న గాయాలయ్యాయి. పెనుకొండ పోలీసు స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేసింది.



విలేకర్లతో మాట్లాడుతున్న పోలీసు మహిళా వాలంటరీ

ఓడీఎఫ్‌పై గ్రామాల్లో అవగాహన



ఎస్కేయూ, జనవరి 4 మనం న్యూస్: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్, ఓడీఎఫ్ కార్యక్రమాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఎస్కేయూ గణిత శాస్త్ర విభాగం విద్యార్థులు గణితశాస్త్ర విభాగాధిపతి ఆచార్య శివప్రసాద్, ఆచార్యులు మల్లికార్జునరెడ్డి, శోభలత ఆధ్వర్యంలో కక్కలపల్లిలో ర్యాలీ, సర్వే చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్, ఓడీఎఫ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్లకార్డులు చేతబూని గ్రామమంతా కలియతిరుగుతూ పరిశుభ్రత ఆవశ్యకత గురించి, బహిరంగ మల విసర్జన గుర్తించి వివరిస్తూ అవగాహన కల్పించారు.

22న ఆర్డీవో కార్యాలయం ముట్టడి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కళ్యాణదుర్గం, జనవరి 4, మనం న్యూస్: దళితుల సమస్యలు పరిష్కరించ డంలో భాగంగా ఈనెల 22న ఆర్డీఓ కా ర్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు ఎంఆర్పీఎస్ డివిజనల్ అధ్యక్షులు తిమ్మరాజు లు తెలిపారు. గురువారం స్థానిక ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో తాలూకాధ్య క్షుడు వన్నూరుస్వామి, అనంతమ్మలతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. దళి తులకు న్యాయం చేయడంలో అధికార, పాలకపక్షం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంద న్నారు. ఏ, బీ, సీ, డీ వర్గీకరణ అంశా న్ని ప్రభుత్వం పెడచెవినపెట్టిందని, కుం దుర్పిలో అంబెద్కర్ భవన నిర్మాణ పను లు వెంటనే చేపట్టాలని, నిరుపేదలకు ఐదెకరాల భూమి పంపిణీ చేయాలని దళితుల 100 యూనిట్ల మేర ఉచిత విద్యుత అందచేయాలని డిమాండ్ చేశారు. అంతేకాక దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు ఈకార్యక్రమానికి పిలుపునిచ్చామన్నారు. నియజకవర్గం పరిధిలోని మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

జేఎన్‌టీయూఏ క్రికెట్ జట్టుకు

పీవీకేకే ఐటీ విద్యార్థి ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న పీవీకేకే కళాశాల యాజమాన్యం

అనంతపురం రూరల్, జనవరి 4 మనం న్యూస్: పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హరీష్ అనే విద్యార్థి జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం క్రికెట్ జట్టుకు ఎంపికయ్యారు. జేఎన్‌టీయూ అనంతపురం జట్టు ఈనెల 3 నుంచి 12వ తేదీ వరకు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయం క్రికెట్ టోర్నీలో పాల్గొననుంది. జేఎన్‌టీయూ పరిధిలోని మొత్తం ఐదు జిల్లాల కళాశాలల విద్యార్థులతో పోటీపడి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఈ జట్టుకు ఎంపికైనందు వల్ల హరీష్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్‌బాబు, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, వ్యాయామాధికారి ధనుంజయ తదితరులు అభినందించారు.

మరుగుదొడ్ల నిర్మాణంలో అలసత్వం వద్దు

'జన్మభూమి-మాఊరు'లో అధికారులు

సోమందేపల్లి, జనవరి 04 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన వ్యక్తగత మరుగుదొడ్ల నిర్మాణంలో అలసత్వం వద్దు అని మండల తహశీల్దార్, ఎంపిడిఓలు పేర్కొన్నారు. గురువారం జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలపరిధిలోని కేతగానిచెరువు, నడిమిపల్లి పంచాయతీల్లో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేతగాని చెరువు పంచాయతీపరిధిలోని గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణా పనులు సజావుగా జరగడం లేదన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు చొరవ చూపి త్వరితగతిన నిర్మాణాలు చేయాలనికోరారు. అదే విధంగా నడింపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఓ నాగన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫించన్లు 18, రేషన్‌కార్డులు 8 మంజూరు చేస్తామన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కూల్చి వేశారని , తిరిగి నిర్మాణానికి నిధులు కేటాయించాలని సర్పంచ్ రామాంజినేయులు అధికారులను కోరారు. గ్రామంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా రామస్వామి దేవాలయం వద్ద పరిసరాలు శుభ్రంగా ఉంచినందుకు పురుషోత్తంరెడ్డి అనే వ్యక్తిని అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటరమణ, సిద్ధలింగప్ప, భానుకీర్తి, ఎంపిటీసీలు ప్రభాకర్, రామాంజినేయులు, క్రిష్టప్ప, సర్పంచ్ సంజయ్, తదితరులు పాల్గొన్నారు.



నడిమిపల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీవో



చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్న జడ్పీటీసీ

రక్తదానం చేయండి.. ప్రాణాలు కాపాడండి



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

పెనుకొండ, జనవరి 04 మనం ప్రతినిధి: రక్తదానం చేయండి..ప్రాణాలు కాపాడంటి అంటూ పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ నాగలింగారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కళాశాల ఆవరణలో క్రెడ్స్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో 'రక్తదానం-అవశ్యకత-ఉపయోగాలు' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తం దానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. రక్తం దానం చేయడం వల్ల ఆరోగ్యవంతంగా ఉంటారని వివరించారు. అనంతరం విద్యార్థులు రక్తం దానం చేశారు. ఈకార్యక్రమంలో క్రెడ్స్ ప్రాజెక్టు మేనేజర్ పెద్దన్న, సిబ్బంది శశికళ, పద్మవతి,సుమలత, గౌరమ్మ, మమత, నాగిరెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తుల లబ్ధిపొందడం కోసమే టీడీపీ పథకాలు

జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో అధికారులపై గ్రామస్తుల ప్రశ్నల వర్షం



అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

బొమ్మనహాల్, జనవరి 04, మనం న్యూస్: మండల పరిధిలోని ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం హరేసముద్రం, దేవగిరి గ్రామాల్లో గురువారం నిర్వహించారు. హరేసముద్రం గ్రామంల్లో గ్రామస్తులు, వైఎస్సార్‌పార్టీ గ్రామ నాయకుడు లక్ష్మినారాయణ సమక్షంలో గ్రామస్తులు కొంతమంది కలిసి ఉపాధిహామీ పథకంల్లో నీరు చెట్టు, మొక్కలు నాటడం, మరుగుదొడ్ల నిర్మాణంల్లో టీడీపీ పార్టీ గ్రామ నాయకులు మధ్యవర్తుల పాలన పనులు పునరుద్ధరణ ప్రారంభిస్తుండడం వల్ల సంక్షేమ పథకాలు మధ్యవర్తుల పాలవుతూ గ్రామాభివృద్ధికి ఆటంకం ఏర్పడిందన్నారు. హరేసముద్రం గ్రామంల్లో 220 మరుగుదొడ్లు మంజూరు అయినటువంటి వాటికి బేస్‌మట్టం వేసుకొన్న నిర్మాణం జరిపిన లబ్ధిదారుల పేరిట బిల్లులు మంజూరుకు గ్రామసర్పంచ్ పల్లె రాజేశ్వరి భర్త తిప్పేస్వామి, మాజీ ఎంపీపీ లాలుసాహెబ్ కలిసి సప్లయిర్స్ కంట్రాక్టర్ అవతారం ఎత్తి మరుగుదొడ్లు కట్టిన నిర్మాణాలకు బేస్‌మట్టం బిల్లులు రూ. 6వేలు మంజూరు చేయడం లేదని ఎందుకుకు వారిద్దరి కోసం ప్రభుత్వ బాధ్యత గల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఉపాధిపనుల్లో నీరుచెట్టు మొక్కలు నాటడంలో హరేసముద్రం గ్రామరోడ్డు ఇరువైపుల మొక్కలు నాటడం నీరు పోయక పోవడం నీరు పోసినట్లు బిల్లులు మంజూరు చేయడం ఉపాధి ఏపీఓ మహేశ్వర ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఈసీ ఎందుకు నిర్లక్ష్యం విధులు ప్రవర్తిస్తున్నారని కార్యక్రమంల్లో నిలిదీసి అడిగారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు 2003, 2004 సంవత్సరంల్లో చేరిన ఉద్యోగులకు సీపీఎస్ విధానం పాత సీపీఎస్ విధానం అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు బొమ్మనహాల్ ఉద్యోగులు కలిసి వినతి పత్రాన్ని తహశీల్దార్ శివయ్యకు సమర్పించారు. దేవగిరి గ్రామంల్లో బీసీ కాలనీలో హెచ్చెల్సీ పిల్ల కాలువకు మరమ్మత్తులు చేయించాలని బీసీ కాలనీవాసులు వెంకటేశులు, రామాంజినేయులు, నోడల్ అధికారి దృష్టికి కాలనీ సమస్యలు తీసుకొచ్చారు. అంగన్‌వాడీ భవనం 2లో ఎరువు దిబ్బలతో కూడియున్నాయని ఎరువు దిబ్బలను తీపించాలని సర్పంచ్ హరిజన తిప్పన్న కోరారు. బందూరు పంచాయితీ గ్రామ అయినందున జన్మభూమి మా ఊరు కార్యక్రమం పంచాయితీల్లోనే నడపాలని కొన్ని దేవగిరి గ్రామంల్లో కార్యక్రమం నిర్వహించటం బందూరు గ్రామవాసులు చాలామంది దేవగిరి గ్రామానికి వచ్చి సమస్యలను చెప్పలేకపోయామని మండల స్థాయి అధికారులు ఏ ఉద్దేశ్యంతో ఆ గ్రామంల్లో కార్యక్రమం నిర్వహించారని ఆవేదన వ్యక్తపరిచారు. హరేసముద్రం గ్రామంల్లో పల్లె మహేష్‌కు చంద్రన్న భీమా పథకం ఆకస్మిక మరణానికి రూ. 30వేలు చెక్‌ను తహశీల్దార్ శివయ్య, ఏపీయం రియాజ్ బేగ్ అందజేశారు. గ్రామంల్లో సంక్రాంతి కానుకలు డీలర్లు ద్వారా కార్యక్రమంలో పంపిణీ చేశారు. కొత్త రేషన్ కార్డులు, డ్వాక్రా సంఘం సభ్యులకు స్త్రీనిధి అందజేశారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ శివయ్య, స్పెషల్ అధికారి సనావుల్లా, ఎంపీడీఓ గంగన్న ఇవోఆర్డీ కొండయ్య, ఏపీయం రియాజ్ బేగ్, ఏపీఓ మహేష్, మండల ఇంజనీయర్లు సుధాకర్, లక్ష్మినారాయణ, పోలీసు సిబ్బంది విశ్వ నాథ్, ఈశ్వర, ఓబులేసు, రమేష్, పుట్టప్ప, హరి, చంద్ర ఆయా గ్రామాల్లో బందోబస్తు నిర్వహిం చారు. గ్రామ సర్పంచ్‌లు పల్లె రాజేశ్వరి, హరిజన లక్ష్మి, ఎంపీటీసీ భారతి అప్పరావు, గోవిందరాజు లు, గ్రామ కార్యదర్శి రాఘవేంద్ర, వీఆర్ఓ రా మాంజినేయులు, గ్రామస్తులు ఆయా గ్రామ కార్య క్రమంలో ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

అంధ విద్యార్థులకు పండ్లు పంపిణీ


పండ్లు పంపిణీ చేస్తున్న వీసీ

ఎస్కేయూ, జనవరి 4 మనం న్యూస్: ప్రపంచ అంధుల దినోత్సవం సందర్భంగా ఆర్డీటి ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ స్కూలులో గురువారం అంధ విద్యార్థులకు ఎస్కేయూ వీసీ రాజగోపాల్ పండ్లు పంపిణీ చేశారు. అక్కడ అంధ విద్యార్థులు చక్కని పాటలతో, మిమిక్రీతో అలరించారు. వీసీ విద్యార్థులనుద్దేశించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా ప్రసంగించారు. సాయి సునీల్ అనే అంధ విద్యార్థి మిమిక్రీ చక్కగా చేసినందుకు నగదు బహుమతితో ప్రోత్సహించారు. ఎస్కేయూ రెక్టార్ లజపతిరాయ్ విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపుతూ ప్రసంగించి విద్యార్థులకు ఫలాలను పంపిణీ చేశారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ రెడ్డి వెంకటరాజు ఆర్డీటి ఫాదర్ ఫెర్రర్‌తో ఉన్న అనుభవాలను గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితో ఉజ్వల భవిష్యత్‌ను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఫణీశ్వరరాజు, సుబ్బయ్య, ఆర్డీటి ప్రిన్సిపల్ నాగరాజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్కేయూ ప్రొఫెసర్‌కు జీవన సాఫల్య పురస్కారం

ఎస్కేయూ, జనవరి 4 మనం న్యూస్: భారతిదాసన్ యూనివర్సిటీ (తమిళనాడు) ఫైనాన్షియల్ మార్కెట్స్, ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ అనే అంశంపై ఈనెల 6, 7వ తేదీల్లో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో ఎస్‌కెఐఎం విభాగాధిపతి, సీడీసీ డీన్ ప్రొఫెసర్ కె.వేణుగోపాలరావుకు జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేయనున్నారు. న్యూజిలాండ్ నుంచి డాక్టర్ ఇర్షాద్ అలి, భారతదేశం నుంచి ఎస్కేయూ ప్రొఫెసర్ వేణుగోపాలరావులు ఈ నెల 6వ తేదీన అవార్డును స్వీకరించనున్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

కణేకల్లు, జనవరి 04, మనం న్యూస్: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో వచ్చిన సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని తహశీల్దార్ వాణిశ్రీ అన్నారు. గురువారం మండల పరిధిలోని గోపాలపురం, పూలచెర్ల గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

రేపు షిర్డీసాయి ఆలయంలో భవన సముదాయాల ప్రారంభోత్సవం



మడకశిర, జనవరి 04, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లోనే దక్షిన షిరిడీగా పేరు గాంచిన మడకశిర శ్రీ షిర్డిసాయినాథుని ఆలయ ప్రాం గణంలో నూతనంగా నిర్మించిన నిత్యన్నదాన, వసతి గృహ, సము దాయ భవనాలను రేపు (శనివా రం) 2.30 గంటలకు చెన్నైకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, అనన్య సాయిభక్తులు, సాయి సే వా తత్పరులు నిరాడంబర దానశీ లురైన శ్రీ కె.వి. రమణి అమృత హస్తములతో ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నట్లు సాయినాథుని దివ్య ప్రేరణచే నిశ్చయించారు. శని వారం మధ్యాహ్నం 1.45 గంటలకు అమరాపురం బస్టాండ్ నుండి ముఖ్యఅతిధిని పూర్ణకుంభంతో మేళతాళములు, మంగళవాయిద్యా ములతో ఊరేగింపుతో స్వాగతం పలుకుట, మధ్యాహ్నం 2.15 గంటలకు నూతన అన్నదాన, వసతి భవన సముదాయాలు, కం ప్యూటర్ ద్వారా కంటి పరీక్షా కేంద్రాన్ని శ్రీ రమణిచే ప్రారంభోత్స వం, మధ్యాహ్నం 3.30 గంటలకు ముఖ్యఅతిధి శ్రీ రమణి సత్సంగ కార్యక్రమాలు జరుగుతాయని శ్రీ షిర్డి సాయి ఆలయ కమిటీ తెలియజేశారు. కావున నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరు, సాయి భక్తులు కార్యక్రమానికి విచ్చేసి స్వామి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై కళాశాల విద్యార్థుల ర్యాలీ


అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న కళాశాల విద్యార్థులు

గోరంట్ల, జనవరి 4 మనం న్యూస్: స్వచ్ఛభారత్ కార్యాక్రమంలో బాగం గా ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించాలని కోరుతూ పట్టణంలోని ఎస్ఎపిఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ శ్రీనాత్ ఆద్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, వాలంటీర్లు, కళాశాల సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. గాంది కలలుగన్న స్వరాజ్యం తోపాటు బహిరంగ మలమూత్ర విస ర్జన రూపుమాపడం మన బాద్యత అని నినాదాలు చేశారు. బహిరంగ మల విసర్జన వల్ల అంటురోగాలు వ్యాపిస్తాయని, స్వచ్ఛ ఆరోగ్యం కోసం ప్రతి ఇంటి వద్ద మరుగుదొడ్లు నిర్మించాల న్నారు. అదేవిదంగా జన్మభూమి, మాఊరు కార్యక్ర మంలో బాగంగా రోజువారీగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పి డి రవి కుమార్, అద్యాపకులు, రామాంజినేయులు రమణారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు చీరల పంపిణీ


గర్భిణీలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, జనవరి 4 మనం న్యూస్: మండలం లోని ముష్టికోవెల గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో స్థాక సర్పంచ్ నీరుగంటిగోపాల్ గర్భి ణీ స్త్రీలకు అంగన్‌వాడీ కేంద్రంలో చీరలను పంపిణీ చేశారు. అలాగే అంగన్‌వాడీ శాఖ ఏర్పాటుచేసిన స్టా ల్స్‌లను తహశీల్దార్, ఇఓఆర్డీ విజయలక్ష్మి, హౌసిం గ్ ఎఇ లక్ష్మినారాయణ పరిశీలించి సంతృప్తివ్యక్తం చేశారు. ప్రత్యేకించి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గంగా భవాని స్టాల్ ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు.

నగరంలో జన్మభూమి కళా ప్రదర్శనలు

అనంతపురం, జనవరి 4 మనం న్యూస్ : నగరంలోని కృష్ణ కళామందిరంలో శుక్రవారం సాయంత్రం జిల్లా జన్మభూమి సాంస్క ృతిక కేంద్రంలో కళా సంస్థలు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో కళా రూపాల ప్రదర్శనలు ఉంటాయి. కృష్ణమూర్తి రాజు కూచిపూడి కళాకేంద్రం, కేఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, క్రిస్టోస్, విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థుల ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వీరపాండియన్ సూచనల మేరకు జేసీ 2 సయ్యద్ ఖాజామొహిద్దీన్ పర్యవేక్షణలో వివిధ ప్రభుత్వ శాఖలు, రాష్ట్ర, జిల్లా సాంస్క ృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజూ సాయంత్రం 11వ తేదీ వరకు సాంస్క ృతిక కార్యక్రమాలు జరుగుతాయని సమాచార శాఖ సహాయ సంచాలకులు కె.జయమ్మ తెలిపారు.

సమస్యలు పరిష్కరిస్తాం

కణేకల్లు, జనవరి 04, మనం న్యూస్: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో వచ్చిన సమస్యలను గుర్తించి పరిష్కరిసా ్తమని తహశీల్దార్ వాణిశ్రీ అన్నారు. గురు వారం మండల పరిధిలోని గోపాలపురం, పూలచెర్ల గ్రామాల్లో ఐదో విడత జన్మభూ మి మా ఊరు కార్యక్రమం నిర్వహించా రు. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 5)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగంలో మీకు ప్రాధాన్యం పెరుగుతుంది. వేతనాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలి.

వృషభం (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

వ్యాపారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉంది. ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. పైఅధికారుల నుంచి మాట పడే అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

పైఅధికారులు మీ మీద నమ్మకంతో మీకు కొన్ని ముఖ్యమైన పనులు అప్పగించే అవకాశం ఉంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో మార్పులు చేర్పులకు అవకాశం ఉంది. ఆరోగ్యం జాగ్రత్త. ఆదాయానికి లోటు ఉండదు. మీ సహాయం పొందిన బంధువులు ముఖం చాటేస్తారు. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమ వ్యవహారాలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

స్థాన చలనానికి, ప్రయాణాలకు అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలకు మాత్రం ఇది సమయం కాదు. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు అదుపు తప్పుతాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. కోర్టు కేసులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి. ప్రేమలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

సహచరులు, సన్నిహితుల నుంచి సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో కాస్తంత ఒత్తిడి తగ్గుతుంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆదాయం బాగానే ఉంటుంది.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, బంధువుల రాకపోకలతో ఖర్చులు పెరుగుతాయి. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధ అవసరం. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయానికేమీ లోటుండదు కానీ, ఖర్చులు మీద పడతాయి. ఉద్యోగం మారే సూచనలున్నాయి. బంధువులతో వాగ్వాదాలు తలెత్తుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఆర్థికంగా బాగానే ఉంటుంది. ప్రమోషన్ మీద బదిలీకి అవకాశం ఉంది. బంధువుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ప్రేమలక, పెళ్లి సంబంధాలకు సమయం అనుకూలంగా ఉంది. ఆదాయం తగ్గే అవకాశ ం ఉంది. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. దూర ప్రయాణాలు సంభవం. వ్యాపారులకు బాగుంది.

జన్మభూమి ప్రజాసమస్యల వేదిక



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి



సభకు హాజరైన ప్రజలు

చెన్నేకొత్తపల్లి, జనవరి 4 మనం న్యూస్: రాష్ట్రప్రభుత్వం జరుపుతున్న జన్మహూమి కార్యక్రమం ప్రజామస్యల వేదిక రాప్తాడు నియోజకవర్గ సీనియర్ దేశం నాయకులు, మండల ఇన్‌చార్జ్ నాయకుడైన ఎల్.నారాయణ చౌదరి అన్నారు. మూడవరోజు అయిన గురువారం మండలంలోని న్యామద్దల, ముచ్చికోవెల గ్రామ పంచాతీల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశాలకు ఆయన హాజరయ్యారు. న్యామద్దల గ్రామంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకోసం ఎంతో ప్రయాస పడుతుందన్నారు.రాష్ట్రం విడిపోయి లోబడ్జెట్‌లో వున్న రాష్ట్రానికి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రోజు నుచం అహర్నిషలు రాష్ట్ర సంక్షేమంకోసం పాటు పడుతున్నారన్నారు. ప్రజలకు మేలుచేయాలన్న ఉద్దేశంతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతో గొప్పసేవ చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి పెద్ద కుమారుల్లా వుండాలన్నదే ఆయ ధేయంగా పనిచేస్తున్నారన్నారు. రూ.500 వున్న పింఛన్‌ను రూ.1000లకు వికలాంగులకు రూ.1500లు పెంచిన ఘనత ఆయదేనన్నారు. సాధికార మి రతుల ద్వారా ఒక్కొక్కరు 35 కుటుంబాలను దత్తత తీసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి అందించాలన్నారు. ఎంపిపి అంకి అమరేంద్ర మాటాల్డుతూ మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో సిసిరోడ్లు, చెక్‌డ్యాములు కల్వర్టులు రైతు రుణమాఫీ, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మడల కేంద్రంలో నూతన ఆసుప్రతి, బస్టాండ్ నిర్మాణం చేశామన్నారు. అఆగే ముష్టికోవెలలో జరిగిన గ్రామసబలో తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్దితో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదన్నారు. జన్మభూమిలో పథకాలకు నోచుకోని అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ దండుఓబులేషు, సర్పంచ్‌లు బండారు వందన, నీరుగంటి గోపాల్, హౌసింగ్‌ఎఇ లక్ష్మినారాయణ, మండల విద్యాధికారి రాజశేఖర్, ఎసిడిపిఓ లీలావిజయకుమారి ఇఓఆర్‌డి విజయలక్ష్మి, మండల పశువైద్యాధికారి శివకుమార్, ఆర్‌డబ్ల్యుస్ ఎఇ రఘునాథ్, ఎంపిడిఓ రామాంజినేయులు, ఐకెపిఎపిఎం నాగేంద్ర, వరప్రసాద్‌తోపాటు టిడిపినాయకులు, కార్యకర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించండి

- ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం, ఓడీఎఫ్ సర్వే
- ముఖ్యఅతిధిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ ఆర్. సుబ్బయ్య

మడకశిర, జనవరి 04, మనంన్యూస్ : ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల ప్రజాసంక్షేమ పథకాలపై అవగాహన కల్పించే బాధ్యతను తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుబ్బయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఈచలెడ్డి, రంగాపురంలో నిర్వహిస్తున్న వారంరోజుల ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించి.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తులసీదామ వృద్ధాశ్రమం పరిసర ప్రాంతాలలో, రంగాపురం నుండి ఎగువ ఈచలెడ్డి దిగువ ఈచలెడ్డికి వెళ్లే కాలినడక రహదారి మరమ్మత్తులను చేపట్టడమేగాక విరివిగా చెట్లు నాటాలని వాలంటీర్లకు సూచించారు. ఛత్రం పంచాయితీలోని గ్రామాల్లో ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించేలా ప్రజలను చైతన్యుల్ని చేయడమే గాక వారం రోజుల్లో పూర్తి సర్వే నిర్వహించి ఇంటి యజమాని బ్యాంకు వ్యక్తిగత ఖాతాల్లో ప్రభుత్వ సొమ్ము జమ అయ్యేలా వివరాలన్ని ప్రభుత్వానికి అందించాలన్నారు. వారంరోజుల ఎన్ఎస్ఎస్ విధుల పట్టికననుసరిస్తూ వాలంటీర్లు అంకిత భావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు తిరుమల్మ, క్రిష్టప్ప, రంగనాయకులు, జెకెసీ నిర్వాహకులు శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ గంగాధర్ పాల్గొన్నారు.

గర్భిణీస్త్రీలకు చీరలు పంపిణీ చేసిన సర్పంచ్



గర్భిణీలకు చీరలుపంపిణీ చేస్తున్న సర్పంచ్

చెన్నేకొత్తపల్లి, జనవరి 4 మనం న్యూస్ : మండలంలోని ముష్టికోవెల గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో స్థాక సర్పంచ్ నీరుగంటిగోపాల్ గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడీ కేంద్రంలో చీరలను పంపిణీ చేశారు. అలాగే అంగన్‌వాడీ శాఖ ఏర్పాటుచేసిన స్టాల్స్‌లను తహశీల్దార్, ఇఓఆర్‌ఢి విజయలక్ష్మి, హౌసింగ్ ఎఇ లక్ష్మినారాయణ పరిశీలించి సంతృప్తివ్యక్తం చేశారు. ప్రత్యేకించి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గంగాభవాని స్టాల్ ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు.

విద్యార్థులకు అట్టల పంపిణీ



అట్టలు పంపిణీ చేస్తున్న ఆది నారాయణరెడ్డి

చెన్నేకొత్తపల్లి, జనవరి 4 మనం న్యూస్: మండలంలోని ఉన్నత పాఠశాలక ఆదినారాయణరెడ్డి 300 మంది విద్యార్థులకు అట్టలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధిక తమవంతు సహాయంగా పరీక్షలలో ఉపయోగించుకొనేందుకు అట్టలను అందించామన్నారు. అలాగే విద్యార్థులకు బోజన సౌకర్యం కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జనపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మడకశిర, జనవరి 04, మనంన్యూస్ : రొళ్ల మండలంలోని అవినకుంట కేజీబీవీ ఆధ్వర్యంలో బహిరంగ మలవిసర్జనపై పాఠశాల విద్యార్తులు, సిబ్బంది గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకుని బహిరంగ మాలవిసర్జన ఆపేసి మన ఆరోగ్యం కాపాడుకోవాలని, స్త్రీలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ఎస్ఓ పుష్పా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'జన్మభూమి'లో పసుపు కుంకుమ పంపిణీ



పసుపు కుంకుమ పంపిణీ చేస్తున్న ఎంపీపీ మంజుళ

బ్రహ్మసముద్రం, జనవరి 04, మనం న్యూస్: మండల పరిధిలోని పిల్లలపల్లి గ్రామ పంచాయితీలో గురువారం జన్మభూమి – మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం చెల్లించే పసుపు కుంకుమ, వడ్డీ మొత్తం మహిళా సంఘానికి 94వేల రూపాయల డబ్బును ఎంపీపీ మంజుళ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా సంఘాల అభివృద్ధికి పావలా వడ్డీకే రుణాలు సంఘంలోని ప్రతి మహిళకు పసుపు కుంకుమను రూ. 10 వేలు అందిస్తున్నారని, అదే విధంగా రైతులకు ఉచిత విద్యుత్, సబ్సిడీ వేరుశనగ, ఇన్‌పుట్ సబ్సిడీ, రుణమాఫీ, చంద్రన్న కానుకలు, ఎన్టీఆర్ భరోసా వృద్ధాప్య, వితంతువు, వికలాంగులు పింఛన్లు ఇస్తున్నారన్నాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

నేడు బూదిలిలో 'జన్మభూమి- మా ఊరు'

గోరంట్ల, జనవరి 4 మనం న్యూస్: మండలంలోని బూదిలి నారసంపల్లి గ్రామాల్లో నేడు శుక్రవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి రత్నం తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల ప్రజలు వారి సమస్యలపై అదికారులు దృష్టికితీసుకురావాలన్నారు. అదేవిదంగా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పక హాజరు కావాలని కోరారు.

ముగ్గురు జూదరుల అరెస్టు

తనకల్లు జనవరి 04 (మనం న్యూస్): మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లో బుధవారం రాత్రి జూదం ఆడుతున్న ముగ్గరని అరెస్టు చేసి వారి వద్ద నుండి 13450 రూపాయలు స్వాధీనం చేసుకొని వారిని రిమాండుకు పంపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్కేయూలో స్వచ్ఛాంధ్రప్రదేశ్

ఎస్కేయూ, జనవరి 4 మనం న్యూస్: శ్రీకృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం లా విభాగం వద్ద స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. లా విభాగం, అడల్ట్ ఎడ్యుకేషన్ విద్యార్థులు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో లా ప్రొఫెసర్ ఎస్‌వి.పుల్లారెడ్డి, అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ విద్యాసాగర్‌రెడ్డి, ప్రతాప్‌లు పాల్గొన్నారు. కెమిస్ట్రీ విభాగం ప్రాగణంలో విభాగాధిపతి రవీంద్రారెడ్డి, డీన్ ఆచార్య హుసేన్‌రెడ్డి, ప్రొఫెసర్ వెంకటరమణ, డాక్టర్ అనిత, విద్యార్థులు పరిసరాలను శుభ్రం చేశారు. హిస్టరీ, సోషియాలజీ ప్రాంగణంలో ప్రొఫెసర్ ఎస్.వి.రమణ, ప్రొఫెసర్ మల్లికార్జునరెడ్డి, విద్యార్థులు పరిసరాలను శుభ్రం చేసి కంపచెట్లను తొలగించారు. అలాగే లైబ్రరీ సైన్ విభాగం వద్ద విద్యార్థులు, ప్రొఫెసర్ రవీందర్, డాక్టర్ రామచంద్రయ్యలు గ్రంథాలయ ప్రాంగణం, లైబ్రరీ సైన్స్ విభాగం వద్ద స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పరిసరాలను శుభ్రం చేసి పిచ్చిమొక్కలు తొలగించారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య లజపతిరాయ్, సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ ఆర్.ఆర్.వెంకటరాజు, ఎస్.వి.పుల్లారెడ్డిలు అన్ని విభాగాలను సందర్శించి స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

సమస్యల పరిష్కారం కోసమే 'జన్మభూమి-మా ఊరు'

గోరంట్ల, జనవరి 4 మనం న్యూస్: ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వమిస్తున్నట్లు ప్రత్యేకాధికరి రత్నం ఎంపిడిఓ ఆజాద్, తహశీల్దార్ మసూద్‌వలీలు తెలిపారు. 5వ విడుత జన్మభూమి కార్యక్రమంలో బాగంగా గౌనివారిపల్లి, మలసముద్రం గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో బాగంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అదే విదంగా పింఛన్లకోసం ఇప్పటికే కంప్యూటర్‌లో నమోదు చేశామని మంజూరు కాగానే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే పక్కాగృహాలు రేషన్‌కార్డులు తదితర సమస్యల పరిష్కారం కోసం అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎఓ విజయభారతి, ట్రాన్స్‌కో ఎఇ బాలకృష్ణ నాయక్, మండల విద్యాదికారి కలీముల్లా, ఆర్ఐ దుర్గేష్, నాగేంద్ర, సర్పంచ్, సింగల్ విండో అద్యక్షుడు ఉత్తమరెడ్డి, మండల కన్వీనర్ సోమశేఖర్, ఇఓఆర్‌డి అంజినప్పతో పాటు మండల మెడికల్ ఆఫీసర్ బండిరాజా వైద్య సిబ్బంది ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఎంపీటీసీ ఇంట్లో విందు



విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ

యాడికి , జనవరి 5, మనం న్యూస్: మండల కేంద్రంలోని 15వ వార్డు ఎంపీటీసీ ఆదినారాయణ ఇంట్లో గురువారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం అనంతరం తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించి విందును ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ఎంపీపీ రంగయ్య, బాలా రమేష్‌బాబు, యస్వీ రవీంద్రారెడ్డి, ఎస్ఐ కత్తి శ్రీనివాసులు, కన్వీనర్ మాదాల అనీల్‌కుమార్, రాజశేఖర్‌నాయుడు, పలువురు అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు విందుకు హాజరయ్యారు.

పథకాలపై అవగాహన కల్పించండి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శివరామక్రిష్ణ

తాడిపత్రి, జనవరి 4, మనం న్యూస్ : ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణ అన్నారు. గురువారం పట్టణంలో జరిగిన జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదల చంద్రన్న బీమా ఒక వరం లాంటిదన్నారు. కేవలం రూ.15ల బీమా ప్రిమియం చెల్లిస్తే సహాజమరణం జరిగితే రూ.2 లక్షలు, ప్రమాద మరణాలు అయితే రూ.5లక్షల పరిహారం వస్తుందన్నారు. చంద్రన్న బీమా పాలసీదారుడు మృతి చెందిన విషయం చేరవేస్తే బీమా మిత్ర తక్షణమే రూ.5వేలు ఇస్తారన్నారు. తరువాత 27 రోజుల్లో బీమా మొత్తం ఇవ్వనున్నట్లు తెలిపారు. కుటుంబ పెద్ద దిక్కు కోల్పోయినప్పుడు చంద్రన్న బీమా కొంత ఆసరాగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా పట్టణంలో ఇళ్లు లేని నిరుపేదలు సొంతింటి కళను నిజం చేసుకోవచ్చన్నారు. రెండు విడతల్లో నిర్మిస్తున్న ఇళ్లలో మూడు రకాల ఇళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వారికి కావల్సిన ఇంటిని ఎంపిక చేసుకొని లబ్ధిదారుని వాటా చెల్లించి తదుపరి ఇంటిని అప్పగిస్తారని, ఇంట్లోకి చేరిన తరువాత బ్యాంక్ కంతులు కట్టుకొంటే సొంతం అవుతుందన్నారు. బాడుగ ఇళ్లల్లో ఎన్ని రోజులు ఉన్నా ఒకటే అని, అదే బాడుగను కంతుల వారిగా చెల్లిస్తే సొంతిళ్లు దక్కుతుందన్నారు. తరువాత రేషన్‌కార్డులు, పింఛన్లకు సంబంధించి దరఖాస్తులను తీసుకున్నారు. ఈకార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి, మున్సిపల్ ఎఈ రాచయ్య, రెవిన్యూ, మున్సిపల్, గృహనిర్మాణశాఖ, పశుసంవర్ధక తదితర శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

తాడిపత్రి , జనవరి 5, మనం ప్రతినిధి: ప్రస్తుత తెదేపా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పట్టణ సీపీఐ కార్యదర్శి చిరంజీవి ఆధ్వర్యంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో అధికారులకు విన్నవించారు. నిరుద్యోగభృతి, ఇంటికో ఉద్యోగము, అన్నా క్యాంటీన్, ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా ఇంటింటికీ సురక్షిత నీరు వంటి హామిలు ఇచ్చారన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో మళ్లీ జన్మభూమి కార్యక్రమం అంటూ ప్రజల వద్దకు వచ్చారని తక్షణమే హామీలను అమలు చేయాలని తెలిపారు. ప్రజల నుంచి తీసుకొన్న అర్జీలను సత్వరితంగా పరిష్కరించాలని కోరారు. సీఎస్‌డీటీ రాజశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గ కార్యదర్శి రంగయ్యతో పాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్లు తొలగిస్తే ఎలా?

యల్లనూరు, జనవరి 4, మనం న్యూస్: ఉన్న పింఛన్లను తొలగిస్తే ఎలా అంటూ మల్లాగుండ్ల గ్రామానికి చెందిన కొందరు గురువారం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అధికారులను నిలదీశారు. గత వారం రోజుల క్రితం జరిగిన సామాజిక తనికీలో తనిఖీ బృందం అర్హత లేదంటూ గ్రామానికి చెందిన 13 మంది పింఛన్లను తొలగించడంతో ఈ సమస్య చోటు చేసుకొంది. అనంతరం పలువురు వారి వారి సమస్యలపై అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే జంగంపల్లి గ్రామంలో తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

గ్రామాభివృద్ధే తెదేపా లక్ష్యం

విప్ యామినిబాల

గార్లదిన్నె, జనవరి 4 మనం న్యూస్: సమాజ అభివృద్ధికి, దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు.. అలాంటి గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందించడం తోపాటు జన్మనిచ్చిన గ్రామాలకు సేవ చేయడమే ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ప్రభుత్వ విప్ యామినిబాల పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పెనకచెర్ల డ్యాం గ్రామంలో స్థానిక సర్పంచ్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ యామినిబాల మాట్లాడుతూ.. సమాజమే దేవాలయంగా.. ప్రజలే దేవుళ్లుగా భావించే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడానికి ప్రారంభించిన కార్యక్రమమే జన్మభూమి - మా ఊరు కార్యక్రమమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభివృద్ధి ఫలాలను ప్రజలకు తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ సమస్యల నిమిత్తం సుధూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ కార్యాలయానికి వ్యయప్రయాసాలతో వచ్చే అవసరం లేకుండా అన్ని శాఖల అధికారులను తమ గ్రామాలకే అధికారులు విచ్చేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు లబ్ధి చేకూర్చే కార్యక్రమాలను తెలియజేయడమే లక్ష్యంగా జన్మభూమిని కొనసాగిస్తున్నారన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా, అలాగే రుణమాఫీ, డ్వాక్రా రుణాల మాఫీ, వ్యవసాయ, ఉద్యానవన శాఖలతోపాటు ఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు తమ గ్రామాల్లోనే అన్ని సేవలు అందుబాటులో ఉంచడానికి అన్ని శాఖల అధికారులను గ్రామాలకు రప్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్, రేషన్‌కార్డులు, పక్కా గృహాలతో పాటు విద్యార్థుల భవిష్యత్‌కు ఉపయోగపడే ఫీజు రీఎంబర్స్‌మెంట్, అలాగే విద్య, ఉద్యోగ అవకాశాలను తెలియజేయడానికి అధికారులు గ్రామాలకు వస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఇదే గ్రామానికి చెందిన పవన్‌కుమార్ చిన్నారికి చెవిటి, మూగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం రూ.5 లక్షలను మంజూరు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. మహిళలకు, రైతులకు, అలాగే బడుగు బలహీన వర్గాలకు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారన్న విషయాన్ని అందరూ గుర్తించాలని పేర్కొన్నారు. అనంతరం పలువురు మహిళలకు రుణమాఫీ పత్రాలతోపాటు సంక్రాంతి కానుకలను, జాబ్‌కార్డులను ఆమె అందించారు. కార్యక్రమంలో తహసిల్దార్ గోపాల్‌రెడ్డి, ఎంపీడీవో భాస్కర్‌రెడ్డి, ఎంఈవో చంద్రానాయక్, జెడ్పీటీసీ విశాలాక్షి, ఎంపీపీ నాగరాజు, టీడీపీ నాయకులు ముంటిమడుగు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ కోటంక జయరాం, కల్లూరు రాము, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ యామినిబాల


వెంకటరెడ్డి పల్లిలో జన్మభూమి-మా ఊరులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే

ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల అమలు

పెనుకొండ, జనవరి 04 మనం ప్రతినిధి: ప్రజాసంక్షేమమే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని పెనుకొండ ఎమ్మెల్యే బి.కె.పార్థసారధిపేర్కొన్నారు. గురువారం పెనుకొండ మండలంలోని వెంకటరెడ్డిపల్లి, రాంపురం గ్రామపంచాయతీల్లో జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. వెంకటరెడ్డిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుకొండకు కియా కార్లపరిశ్రమ రావడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. అదే విధంగా గొల్లపల్లి రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గంతోపాటు ఇతర నియోజకవర్గాలకు తాగునీరు అందిస్తున్నామన్నారు. వెంకటరెడ్డిపల్లి, ఇస్లాపురం గ్రామాలకు తాగునీటి సమస్యను తీర్చామన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. రానున్న కాలంలో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో జెడ్పిటీసీ నారాయణస్వామి, ఎంపిపి యశోదకేశవయ్య, సర్పంచ్ అశ్వర్థనారాయణ, ఎంపిటిసీలు, మండల పార్టీ కన్వీనర్ శ్రీరాములు, మాజీ జెడ్పిటీసీ శ్రీనివాసులు, ఇతర కార్యకర్తలు, ఎంపిడిఓ శివశంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరవు

- దేవాదాయ శాఖ మంత్రిని భర్తరఫ్ చేయాలి
- వైసీపీ నగర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి

అనంతపురం టౌన్, జనవరి 4 మనం న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి విమర్శించారు. ఈ మేరకు గురువారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గజల్ శ్రీనివాస్ కుమారి అనే అమ్మాయిని దారుణంగా హింసించడం హేయమైన చర్య అన్నారు. అలాంటి గజల్ శ్రీనివాస్‌ను కేబినెట్ మంత్రి మాణిక్యాల రావు వెనకేసుకురావడం సిగ్గుచేటన్నారు. అలాగే తహసిల్దార్ వనజాక్షిని దారుణంగా కొడితే అడిగే దిక్కులేదన్నారు. విశాఖపట్నం జెర్రిపాలెంలో ఓ దళిత మహిళను వివస్త్రను చేసి దారుణంగా అవవమానపరిస్తే హింసించిన వారిపైన ఎలాంటి చర్య లేదన్నారు. అదేవిధంగా అనంతపురం జిల్లా జల్లిపల్లిలో ఒక సర్పంచ్ మహిళను చెప్పుతో కొట్టి ఈడ్చికెళ్లిన వారిపై కూడా ఎలాంటి చర్యలు లేదన్నారు. ఎక్కడ స్త్రీలు పూజిస్తారో అక్కడ దేవతలుంటారంటారు. అలాంటి దేవాదాయ శాఖకు మంత్రిగా వ్యవహరిస్తున్న మాణిక్యాల రావును ముఖ్యమంత్రి చంద్రబాబుకే చెల్లుబాటు అన్నారు. టీడీపీ ప్రభుత్వం మహిళా సాధికారత అంటారు.. ఇదేనా వారి మహిళా సాధికారత ? అని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు జరగకుండా ఉండాలంటే మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ చేయాలన్నారు. అప్పుడే రాజకీయంగా మహిళలు ముందుకువచ్చి చట్టసభల్లో కఠిన చట్టాలు తీసుకురాగలని పేర్కొన్నారు. కావున మహిళలందరూ ముక్తకంఠంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించి చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అలాగే దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాల రావును భర్తరఫ్ చేయాలని వైసీపీ మహిళా విభాగం తరపున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కేఎల్ దేవి, కార్పొరేటర్లు జానకి, గిరిజమ్మ, కార్యదర్శి అన్సర్ జాన్, ప్రధాన కార్యదర్శి పార్వతి, బీకేఎస్ కొండమ్మ, కె.భారతి, మునీరాబేగం, భారతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ నగర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి

రీడింగ్ సెల్ 24 గంటలు అందుబాటులో ఉంచాలి

వీసీ, రిజిస్ట్రార్‌లతో విద్యార్థి నాయకుల వాగ్వాదం

ఎస్కేయూ, జనవరి 4 మనం న్యూస్: విద్యార్థులు చదువుకునేందుకు రీడింగ్ సెల్‌ను 24 గంటలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ గురువారం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో జన్మభూమి కార్యక్రమం అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు వీసీ రాజగోపాల్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబులను నిలదీశారు. గతంలో అనేకమార్లు ఈ విషయంపై విన్నవించినా పట్టించుకోలేదన్నారు. రీడింగ్ హాల్‌ను తెరిచేది లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో విద్యార్థి సంఘాల నాయకులు ఒక్కసారిగా వారితో వాగ్వివాదానికి దిగారు. సభలు, సమావేశాల్లో వీసీ, రిజిస్ట్రార్‌లు.. రాష్ట్రంలో ఎక్కువగా ఉద్యోగాలు సాధించే విశ్వవిద్యాలయం మనదేనని, ర్యాగింగ్ లేని విశ్వవిద్యాలయం మనదేనని, ఇక్కడ ప్రతిభకు కొదవ లేదని ఆర్భాటపు మాటలు చెబుతున్నారే కానీ, విద్యార్థులు చదువుకునేందుకు మాత్రం సరైన వసతులు కల్పించలేరా ? అని నిలదీశారు. దీంతో పెద్ద ఎత్తున విద్యార్థి నాయకులకు, వీసీ, రిజిస్ట్రార్‌ల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఇందుకు వీసీ, రిజిస్ట్రార్‌లు సమాధానం చెప్పలేక వాహనాలెక్కి అక్కడ నుంచి వెళ్లిపోయారు. అనంతరం విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. తక్షణమే రీడింగ్ సెల్‌ను 24 గంటలు అందుబాటులో ఉంచాలని, లేనిపక్షంలో అధికారిక కార్యక్రమాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ ఎస్‌యూ ఎస్కేయూ నాయకులు జయచంద్రారెడ్డి, హేమంత్‌కుమార్, విద్యార్థులు రాజేష్, అంజి, రాజశేఖర్, శంకర్‌నాయక్, శేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


వీసీ, రిజిస్ట్రార్‌లతో వాగ్వివాదం చేస్తున్న విద్యార్థి నాయకులు

కంప్యూటర్ సైన్స్‌లో పరిశోధనకు డాక్టరేట్

ఎస్కేయూ, జనవరి 4 మనం న్యూస్: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో కబీర్ అహ్మద్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. అతను ఆచార్య టి.భాస్కరరెడ్డి పర్యవేక్షణలో మల్టీపుల్ రోబోట్స్ కో లాబొరేటివ్ వర్కింగ్ ఇన్ ఇమేజ్ ప్రాసెసింగ్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. ఈయన ఇదే అంశంపై రెండు ఇంటర్నేషనల్ పబ్లికేషన్స్‌లో ప్రచురింపబడ్డాయి.



రాష్ట్రాభివృద్ధికి సీఎం కృషి

మంత్రి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, జనవరి 04, మనం న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం అహర్నిశలూ శ్రమిస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలో 10వ వార్డులో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో మంత్రి కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ఆడియో ద్వారా వినిపించారు. అనంతరం జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. తరువాత విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందజేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం మంత్రి కాలవ మాట్లాడుతూ.. జన్మభూమి- మా ఊరు కార్యక్రమం ముఖ్యమంత్రి మదిలో ఉదయించిన గొప్ప ఆలోచనని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సామాన్యులకు ఉన్నత జీవన ప్రమాణాలను కల్పించడమే తన ధ్యేయమన్నారు. రాయదుర్గం పట్టణాన్ని మరో ఆరేడేళ్లలో సకల సౌకర్యాలు కలిగిన సుందర పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు. గత పాలకులెవ్వరూ రాయదుర్గం అభివృద్ధిని అసలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న రోడ్డు వెడల్పు పనులను అందరి సహకారంతో చేపడుతున్నామన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా నేను మీకు తోడుగా వుండి పరిష్కరిస్తానన్నారు. రేషన్ కార్డులు, ఇళ్లు, పింఛన్లు, అర్హులందరికీ ఇస్తామన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యం నెరవేరాలంటే ప్రతి ఇంటికి మరుగు దొడ్డి నిర్మించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాయదుర్గం పట్టణాభివృద్ధికి ప్రత్యేకంగా రూ. 20 కోట్లు నిధులు మంజూరు చేశారని, వీటిన్నింటికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇటీవలే ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. అనంతరం గుమ్మఘట్ట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జితేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కాలవ శ్రీనివాసులు, జెడ్పీ ఛైర్మన్ పూల నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ మెట్టుగోవిందరెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కాలవ ప్రసంగిస్తూ.. అభివృద్ధి చేపట్టే పనులు ఒక రోజులో ఒక సంవత్సరంలో చేసే పనులు కావన్నారు. మనం రెండు వేల 54 కోట్ల అభివృద్ధి కోసం ఖర్చు పెట్టామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పేదవాడు అంటే ప్రేమ చాలా ఎక్కువన్నారు. నెలకు మనిషికి 5 కేజీల బియ్యం ఇస్తున్నారు. ఎన్టీఆర్ గృహాలకు ఒక్కో ఇంటికి రూ. 1 లక్ష 50 వేలు ఇస్తున్నారు. 2012లో ఒక ఇంటికి 75 వేలు ఇచ్చేవారు కాని ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశాలతో సంబంధం పెట్టుకుని అక్కడ నుండి తీసుకొని వచ్చి మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. వ్యవసాయానికి 7 గంటల విద్యుత్ ఇస్తున్నారు. అదే పక్క రాష్ట్రాల్లో కరెంట్ కోత చాలా వుంది. ఇన్ని మంచి పనులు చేసిన మనం కూడా ముఖ్యమంత్రికి అండగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు. 50 లక్షలతో గొల్లపల్లి కర్నాటక బోర్డు వరకు రోడ్డు వేయిస్తాం, వెయ్యి కోట్ల రూపాయలతో బీటీపీ ప్రాజెక్టుకు నీరు తేవడానికి కృషి చేస్తున్నామన్నారు. ఏ కార్యక్రమం చేసిన తాను రాయదుర్గం నియోజకవర్గంలో చేయాలని చంద్రబాబు కు చెబుతున్నారన్నారు. ఈ గ్రామంలో క్రీ.శేషు గొల్లపల్లి తిప్పేస్వామి పేద, మధ్య తరగతి ఒక కమ్యూనిటీహాల్ కట్టిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కట్టించాలని ఆయన ప్రజలను కోరారు. జెడ్పీ ఛైర్మన్ పూల నాగరాజు మాట్లాడు తూ.. ఈ గొల్లపల్లి గ్రామానికి 14 కోట్ల 50 లక్షలు ఖర్చుపె ట్టామన్నారు. మండలంలో 120 వాల్మీకులకు లోన్లు ఇవ్వడం జరిగిందన్నారు. గొల్లపల్లి గ్రామానికి 6 ఇవ్వడం జరిగింద న్నారు. ఇక్కడ చింతపండు వ్యాపారస్తులు ఎక్కువగా ఉండ డం వల్ల కోల్డ్ స్టోరేజ్ పెట్టాలని మంత్రికి చెప్పామన్నారు.

హాస్పిటల్‌కు 19 లక్షలు ఖర్చు పెడుతున్నామన్నారు. ఈ గ్రామంలో 360 మరుగుదొడ్లకు గాను కేవలం 10 మాత్రమే అయ్యాయని, జనవరి 26వ తేదీ లోపు పూర్తి చేయాలని పీడీ రామారావుకు తెలిపారు. స్వచ్ఛ భారత్‌పై 9వ తరగతి అబ్బాయి లోకేష్ సంలో పిల్లపెట్టుకొని ఊరంత వెతికినట్లు ఇంటి ముందు మరుగుదొడ్డి పెట్టుకొని బయట మలవిసర్జన చేయడం ఏంటీ అని అబ్బాయి తెలియ జేశాడు. జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో 160 మంది విద్యార్థులు ఉండగా గొల్లపల్లి గ్రామా నికి బీసీ హాస్టల్ కావాలని, ఒక వసతి వినతి పత్రాన్ని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మి నారాయణ మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలయ్య, మాజీ ఎంపీపీ గిరిమల్లప్ప, ఎంపీటీసీ, తహశీల్దార్ అఫ్జలఖాన్, ఎంపీడీఓ మునే ప్ప, జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్దే టీడీపీ ధ్యేయం

ఎమ్మెల్యే బి.కె.పార్థసారథి

పార్టీలో చేరిన వైకాపా, కాంగ్రెస్ నాయకులు

పెనుకొండ, జనవరి04 మనం ప్రతినిధి: గ్రామాల అభివృద్దే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే బి.కె.పార్థసారథి పేర్కొన్నారు. పెనుకొండలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో గోనిపేట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, వైకాపాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దల కాలంగా గోనిపేట ప్రజలు ఎదురు చూస్తున్న బ్రిడ్జి నిర్మాణం, గోనిపేట గ్రామంలో సిసిరోడ్లు, తాగునీటి సౌకర్యం వంటి మౌళిక వసతులు కల్పించామన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి మాజీ సర్పంచ్ లక్ష్మానాయక్, అశ్వర్థనాయక్ ల అధ్వర్యంలో పలువురు పార్టీలోకి వచ్చారన్నారు. అనంతరం టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గోనిపేట వాసులు ఎమ్మెల్యేను గజమాల వేసి ఘనంగా సన్మానించారు. పార్టీలో చేరిన వారిలో వినోద్‌నాయక్, సుబ్బానాయక్, శంకర్‌నాయక్, అచ్చనాయక్, సుశీలబాయి, మారజీ బాయి, అంజేనాయక్, మహరాజ్‌నాయక్, తదితరులున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాములు, పెనుకొండ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, లక్ష్మనారాయణ,తదితరలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరిన కాంగ్రెస్, వైకాపా నాయకులు, కార్యకర్తలు

పేదల అభివృద్ధి కోసమే టీడీపీ: జేసీ

యాడికి, జనవరి 4, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై కృషి చేస్తోందని ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎంపీపీ వేలూరు రంగయ్య అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీ ప్రభాకర్‌రెడ్డి హాజరు అయ్యారు. ఈసందర్భంగా జేసీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూపేదల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నాడన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఇన్ని పథకాలు ప్రవేశపెట్టలేదని రైతుల కోసం రుణమాఫీ, రూ.వెయ్యి, 1500 ప్రకారం పింఛన్లు, మహిళలు ఆర్థిక స్వాలంభన కోసం డ్వాక్రా సంఘాల సభ్యులు ప్రవేశపెట్టార్నారు. ముఖ్యంగా యాడికి కాలువకు నీరు, తాగునీరు ఇచ్చిన ఘనత టీడీపీదేనన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి పవన్‌కుమార్, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ యోగానందరెడ్డి, వెలుగు ఏపీఎం హేమలత, ఎస్ఐ కత్తి శ్రీనివాసులు, ఎఈ వసుంధర, టీడీపీ నాయకులు యస్వీ రవీంద్రారెడ్డి, బాలా రమేష్‌బాబు, బాలాజీ చంద్రశేఖర్ చౌదరి, ఎంపీటీసీ ఆదినారాయణ, నాగముణిరెడ్డి,టీడీపీ మండల కన్వీనర్ మాదాల అనీల్‌కుమార్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి

భారతదేశంలో మొదటి చమురు బావి ఏది?

1. గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) సింగ్‌భమ్ - జార్ఖండ్
2) బైలదిల్ల - చత్తీస్‌గఢ్
3) కియోంజహార్ - పశ్చిమ బెంగాల్
4) కుద్రేముఖ్ - కర్ణాటక

2. భారతదేశంలో అధికంగా లభించే ముడి ఇనుప ఖనిజం ఏది?
1) హెమటైట్ 2) మాగ్నటైట్
3) లియొనైట్ 4) సిడరైట్

3. ఆంధ్రప్రదేశ్‌లోని అగ్నిగుండాల దేనికి ప్రసిద్ధి?
1) మాంగనీసు 2) రాగి
3) బాక్సైట్ 4) గ్రాఫైట్

4. బ్యాటరీల తయారీలో ఉపయోగించే ఖనిజం?
1) సీసం 2) రాగి
3) మాంగనీస్ 4) రాతినార

5. భారత్ నుంచి ఇనుప ఖనిజాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశం ఏది?
1) యూఎస్ఏ 2) ఇంగ్లండ్
3) దక్షిణాఫ్రికా 4) జపాన్

6. ఏ ఖనిజం నుంచి అల్యూమినియం తయారుచేస్తారు?
1) మాంగనీస్ 2) బాక్సైట్
3) క్రోమైట్ 4) ముగ్గురాయి

7. బాక్సైట్ గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి?

గనులు	రాష్ట్రం
i. కమ్మన గండి	a) ఒడిశా
ii. కలహండి	b) మధ్యప్రదేశ్
iii. కొల్హాపూర్	c) కర్ణాటక
iv. కాట్ని	d) మహారాష్ట్ర

1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-a, iii-b, iv-d
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

8. సెరామిక్ వస్తువుల తయారీలో ఉపయోగించే ముడి సరుకు?
1) అభ్రకం 2) గ్రానైట్
3) ఫెల్డ్‌స్పార్ 4) బెరైటీస్

9. వైద్య అవసరాల కోసం ఉపయోగించే ఖనిజం?
1) ఫెల్డ్‌స్పార్ 2) మాంగనీస్
3) సున్నపురాయి 4) బెరైటీస్

10. బాక్సైట్ నిల్వలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
1) జార్ఖండ్ 2) ఒడిశా
3) మధ్యప్రదేశ్ 4) గుజరాత్

11. కిందివాటిలో విద్యుత్ నిరోధకం ఏది?
1) అభ్రకం 2) అల్యూమినియం
3) రాగి 4) వెండి

12. బైలదిల్ల దేనికి ప్రసిద్ధి?
1) రాగి 2) బొగ్గు
3) ఇనుము 4) బాక్సైట్

13. మండి దేనికి ప్రసిద్ధి?
1) జిప్సం 2) రాతి ఉప్పు
3) కియోనైట్ 4) ఫాస్ఫేట్

14. జిప్సంను అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం ఏది?
1) జార్ఖండ్ 2) చత్తీస్‌గఢ్
3) ఒడిశా 4) రాజస్థాన్

15. భారత్‌లో జిర్కోనియం లభించే ప్రాంతం?
1) విశాఖ తీరం 2) కేరళ తీరం
3) ముంబై తీరం 4) గుజరాత్ తీరం

16. థోరియం ఏ ఖనిజం నుంచి లభిస్తుంది?
1) యురేనియం 2) టిటానియం
3) జిర్కోనియం 4) మోనజైట్

17. భారతదేశంలో మొదటి చమురు బావి ఏది?
1) నహర్ కాటియా 2) అంకాలేశ్వర్
3) దిగ్బాయ్ 4) నవగావ్

18. ఖేత్రి గనులు దేనికి ప్రసిద్ధి?
1) రాగి 2) బాక్సైట్
3) బంగారం 4) అభ్రకం

19. కిందివాటిలో సరికాని జత ఏది?
1) నహర్ కాటియా - అసోం
2) జ్వాలాముఖి - గుజరాత్
3) మిడ్నాపూర్ - పశ్చిమ బెంగాల్
4) లప్‌టంగ్ పుంగ్ - అరుణాచల్‌ప్రదేశ్

20. ఆంధ్రప్రదేశ్‌లోని ముక్కాముల ఇసుక దిబ్బల్లో లభించే ఖనిజం ఏది?
1) థోరియం 2) జిర్కోనియం
3) యురేనియం 4) ఇల్మనైట్

21. పిచ్‌బ్లెండ్ ముడి ఖనిజం నుంచి లభించేది?
1) జిర్కోనియం 2) యురేనియం
3) థోరియం 4) టిటానియం

22. యురేనియం లభించే జాదుగూడ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) బీహార్ 2) రాజస్థాన్
3) మధ్యప్రదేశ్ 4) జార్ఖండ్

23. చమురుశుద్ధి కర్మాగారాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) కొయలీ - గుజరాత్
2) బోంగైగావ్ - అసోం
3) బరౌని - జార్ఖండ్
4) హల్దియా - పశ్చిమ బెంగాల్

24. చమురు లభించే ప్రాంతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) రుద్రసాగర్ - ఒడిశా
2) అంకాలేశ్వర్ - గుజరాత్
3) మొరాన్ - అసోం
4) నారీమనం - తమిళనాడు

25. మానవుడు ఉపయోగించిన తొలి లోహం ఏది?
1) వెండి 2) జింక్
3) రాగి 4) సీసం

26. లిగ్నైట్ రకపు బొగ్గు నిల్వలకు ప్రసిద్ధి చెందిన గనులు ఏవి?
1) రాణీగంజ్ 2) కొత్తగూడెం
3) ఝరియా 4) నైవేలీ

27. బొగ్గు గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) ఝరియా - జార్ఖండ్
2) రాణీగంజ్ - పశ్చిమబెంగాల్
3) తాల్చేర్ - చత్తీస్‌గఢ్
4) పెంచ్ లోయ - మధ్యప్రదేశ్

28. దేశంలో మొదటి బొగ్గు గని ఏది?
1) రాణీగంజ్ 2) ఝరియా
3) తాల్చేర్ 4) డాల్టన్‌గంజ్

29. దేశంలో అతిపెద్ద బొగ్గు గని ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జాగ్రఫీ

1) కోర్బా 2) డార్జిలింగ్
3) ఝరియా 4) సింగ్రౌలి

30. మనదేశంలో ఎక్కువగా లభించే బొగ్గు రకం ఏది?
1) లిగ్నైట్ కోల్
2) బిట్యుమినస్ కోల్
3) ఆంత్రసైట్ కోల్ 4) పీట్

31. కోలార్, హట్టి గనులు దేనికి ప్రసిద్ధి చెందినవి?
1) వజ్రాలు 2) రాగి
3) వెండి 4) బంగారం

32. పెన్సిల్ తయారీలో దేన్ని ఉపయోగిస్తారు?
1) గ్రానైట్ 2) గ్రాఫైట్
3) ఫాస్ఫేట్ 4) డోలమైట్

33. థోరియం ఎక్కువగా లభించే రాష్ట్రం ఏది?
1) ఒడిశా 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) మహారాష్ట్ర

34. ద్రవ బంగారం అని దేన్ని పిలుస్తారు?
1) పెట్రోలియం 2) ప్లాటినం
3) పైరైట్ 4) థోరియం

35. కిందివాటిలో గోండ్వానా బొగ్గు గనులు ఉన్న రాష్ట్రమేది?
1) తమిళనాడు 2) మధ్యప్రదేశ్
3) మేఘాలయ 4) హిమాచల్‌ప్రదేశ్

36. ఉదయ్‌పూర్ జిల్లాలోని జావర్ గనులు దేనికి ప్రసిద్ధి చెందినవి?
1) సీసం 2) బాక్సైట్
3) జింక్ 4) బంగారం

37. మధ్యప్రదేశ్‌లోని పన్నా దేనికి ప్రసిద్ధి?
1) వజ్రాలు 2) ఇల్మనైట్
3) బాక్సైట్ 4) డోలమైట్

38. భంటిండా చమురు శుద్ధి కర్మాగారం ఉన్న రాష్ట్రం?
1) అసోం 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) పంజాబ్

39. చమురుశుద్ధి కర్మాగారాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) జామ్‌నగర్ - గుజరాత్
2) నుమాలీగిరి - కేరళ
3) పానిపట్ - హరియాణా
4) బినా - మధ్యప్రదేశ్

40. కిందివాటిలో కియోంజహార్ మాంగనీస్ గనులు ఉన్న రాష్ట్రం?
1) ఒడిశా 2) జార్ఖండ్
3) పశ్చిమబెంగాల్ 4) బీహార్

41. స్టెయిన్‌లెస్ స్టీల్ తయారీలో దేన్ని ఉపయోగిస్తారు?
1) డోలమైట్ 2) క్రోమైట్
3) అల్యూమినియం 4) జింక్

42. కిందివాటిలో అణు ఖనిజం కానిది ఏది?
1) జిర్కోనియం 2) ఇల్మనైట్
3) బొగ్గు 4) టిటానియం

43. కిందివాటిలో అలోహ ఖనిజం కానిది ఏది?
1) మాంగనీస్ 2) మైకా
3) ముగ్గురాయి 4) రాతినార

44. కిందివాటిలో మెరిసే ఖనిజం ఏది?
1) సున్నపురాయి 2) నికెల్
3) టంగ్‌స్టన్ 4) మైకా

45. అత్యంత నాణ్యమైన బొగ్గు ఏది?
1) ఆంత్రసైట్ 2) బిట్యుమినస్
3) లిగ్నైట్ 4) పీట్

46. బ్రౌన్‌కోల్ అని దేన్ని పిలుస్తారు?
1) బిట్యుమినస్ 2) పీట్
3) లిగ్నైట్ 4) ఆంత్రసైట్

47. బంగారం ఏ శిలల్లో లభిస్తుంది?
1) అవక్షేప శిలలు 2) బసాల్ట్ శిలలు
3) క్వార్ట్జ్ శిలలు 4) నీస్ శిలలు

48. కాంబె చమురు క్షేత్రాలు ఉన్న రాష్ట్రం?
1) అసోం 2) మహారాష్ట్ర
3) ఒడిశా 4) గుజరాత్

49. కిందివాటిలో రాతినార అని దేన్ని పిలుస్తారు?
1) జనపనార 2) సున్నపురాయి
3) ఆస్‌బెస్టాస్ 4) డోలమైట్

50. ఇనుప గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి.

గనులు	రాష్ట్రం
i. సేలం	a) మహారాష్ట్ర
ii. కోజికోడ్	b) తమిళనాడు
iii. కమ్మన్‌గండి	c) కేరళ
iv. రత్నగిరి	d) కర్ణాటక

1) i-a, ii-d, iii-b, iv-c
2) i-c, ii-d, iii-b, iv-a
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-b, ii-c, iii-d, iv-a

51. ఇనుప ఖనిజ గనులకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) మయూర్‌భంజ్ - ఒడిశా
2) చిత్రదుర్గ్ - కర్ణాటక
3) సుందర్‌గఢ్ - పశ్చిమబెంగాల్
4) చంద్రాపూర్ - మహారాష్ట్ర

52. భాండారా క్రోమైట్ గని ఉన్న రాష్ట్రం?
1) కర్ణాటక 2) బీహార్
3) ఒడిశా 4) మహారాష్ట్ర

53. బొగ్గు గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి.

బొగ్గు గనులు	రాష్ట్రం
i. చంద్రలోయ	a) మేఘాలయ
ii. మాకుమ్	b) ఉత్తరప్రదేశ్
iii. ధర్మగిరి	c) హిమాచల్‌ప్రదేశ్
iv. నామ్‌చిక్	d) అసోం

1) i-b, ii-a, iii-d, iv-c
2) i-b, ii-d, iii-a, iv-c
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-c, ii-a, iii-d, iv-b

54. చమురు లభించే మూమ్‌భాగ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) త్రిపుర 2) అసోం
3) గుజరాత్ 4) మహారాష్ట్ర

55. కిందివాటిలో పశ్చిమ బెంగాల్‌కు చెందని బొగ్గు గని ఏది?
1) డార్జిలింగ్ 2) బుర్ద్వాన్
3) హజారీబాగ్ 4) పురూలియా

56. కోసంబ చమురు లభించే ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) త్రిపుర 4) అసోం

57. వార్ధా లోయ ఏ ఖనిజానికి ప్రసిద్ధి చెందింది?
1) జింక్ 2) బొగ్గు
3) రాగి 4) అభ్రకం

58. కిందివాటిలో ఒడిశాకు చెందని బొగ్గు గని?
1) చిరిమిరి 2) సుందర్‌గఢ్
3) సంబల్‌పూర్ 4) హిమగిరి

59. హీరా, పొన్న చమురు బావులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
1) అసోం 2) పశ్చిమ బెంగాల్
3) అరుణాచల్‌ప్రదేశ్
4) మహారాష్ట్ర

60. డేగనా ప్రాంతం ఏ ఖనిజానికి ప్రసిద్ధి చెందింది?
1) బొగ్గు 2) చమురు
3) టంగ్‌స్టన్ 4) నికెల్

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 4;	6) 2;	7) 3;	8) 3;
9) 4;	10) 2;	11) 1;	12) 3;
13) 2;	14) 4;	15) 2;	16) 4;
17) 3;	18) 1;	19) 2;	20) 4;
21) 2;	22) 4;	23) 3;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 1;
29) 3;	30) 2;	31) 4;	32) 2;
33) 3;	34 1;	35) 2;	36) 3;
37) 1;	38) 4;	39) 2;	40) 1;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 1;	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 4;	51) 3;	52) 4;
53) 3;	54) 1;	55) 3;	56) 2;
57) 2;	58) 1;	59) 4;	60) 3.

మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?

1. కిందివారిలో మండల పరిషత్ సమావేశాల్లో పాల్గొనే అధికారం ఉండి, ఓటు హక్కు లేని వారెవరు?
1) ఎన్నికైన సభ్యులు
2) కోఆప్షన్ సభ్యులు
3) మండలానికి చెందిన రాజ్యసభ సభ్యులు
4) మండలానికి చెందిన సర్పంచ్‌లు

2. పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నియంత్రిస్తుంది?
1) సిబ్బంది నియామకం
2) అకౌంట్ల తనిఖీ
3) నిధుల మంజూరు 4) పైవన్నీ

3. స్థానిక స్వపరిపాలనను ఒక రాష్ట్ర అంశంగా ఏ చట్టంలో పేర్కొన్నారు?
1) మింటో మార్లే చట్టం - 1909
2) మాంటేగ్ - చెమ్స్‌ఫర్డ్ చట్టం - 1919
3) భారత ప్రభుత్వ చట్టం - 1935
4) భారత స్వాతంత్ర్య చట్టం - 1947

4. ప్రస్తుత పంచాయతీరాజ్ వ్యవస్థకు మూలం?
1) అశోక్ మెహతా కమిటీ
2) బల్వంతరాయ్ మెహతా కమిటీ
3) వసంతరావ్ నాయక్ కమిటీ
4) రాజమన్నార్ కమిటీ

5. కిందివాటిలో పంచాయతీరాజ్ చట్టం - 1992కి సంబంధించిన అంశం ఏది?
1) వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ప్రాథమిక విద్య, సామాజిక అడవులు లాంటి అనేక అంశాలు చేర్చారు
2) నిర్దేశించిన సమయంలో అన్ని స్థానాలకు తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన
3) పంచాయతీల్లోని స్థానాల్లో మూడింట ఒక వంతు మహిళలకు కేటాయింపు
4) పంచాయతీ సభ్యుల్లో క్రమశిక్షణ, జవాబుదారీతనం తీసుకురావడానికి వారికి జీతం ఇవ్వడం

6. జతపరచండి
జాబితా-1
i) సామాజికాభివృద్ధి పథకం
ii) జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం
iii) పంచాయతీరాజ్ వ్యవస్థ
iv) నూతన పంచాయతీరాజ్ వ్యవస్థ
జాబితా - 2
a. 1959 అక్టోబర్ 2
b. 1993 ఏప్రిల్ 24
c. 1952 అక్టోబర్ 2
d. 1953 అక్టోబర్ 2
1) a-iv, b-iii, c-ii, d-i
2) a-iii, b-iv, c-i, d-ii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-i, c-iv, d-ii

7. భారతదేశంలో స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది?
1) భారత రాజ్యాంగం ప్రకారం స్థానిక ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థలో ఒక స్వతంత్ర స్థాయిని కలిగి ఉండటం
2) స్థానిక ప్రభుత్వ సంస్థల్లో 33 శాతం సీట్లు మహిళలకు కేటాయించారు
3) స్థానిక సంస్థలకు ఆర్థిక వనరులను ఒక కమిషన్ కేటాయిస్తుంది
4) స్థానిక సంస్థల ఎన్నికలను ఒక కమిషన్ నిర్వహిస్తుంది

8. పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి కిందివాటిలో అశోక్ మెహతా కమిటీ సిఫారసు కానిది ఏది?
1) పంచాయతీరాజ్‌లో రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా పాల్గొనడం
2) రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ
3) రాజ్యాంగపరమైన రక్షణ
4) జిల్లా పరిషత్‌లకు పరిమిత అభివృద్ధి కార్యక్రమ విధులు

9. పెసా చట్టం - 1996ను ఎవరి సిఫారసుల మేరకు రూపొందించారు?
1) దిలీప్‌సింగ్ భూరియా
2) దంత్‌వాలా 3) వివిఎస్ రమాదేవి
4) ఎం.టి.రాజు

10. జిల్లా ప్రణాళికా కమిటీ గురించి ఏ రాజ్యాంగ ప్రకరణలో పేర్కొన్నారు?
1) 243 (ఎ) 2) 243 (జెడ్ బి)
3) 243 (జెడ్ సి) 4) 243 (జెడ్ డి)

11. కిందివాటిలో సరైన జత ఏది?
ఎ) అశోక్ మెహతా కమిటీ - రెండంచెల వ్యవస్థ
బి) ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ - న్యాయ పంచాయతీలు
సి) హన్మంతరావు కమిటీ - జిల్లా ప్రణాళిక
డి) దంత్‌వాలా కమిటీ - బ్లాక్ లెవల్ ప్రణాళిక
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, బి, సి, డి 4) పైవేవీకావు

12. పంచాయతీల పనితీరు బలహీనపడటానికి కారణం?
1) నిర్ణీత కాలానికి సక్రమంగా ఎన్నికలు నిర్వహించకపోవడం
2) విధులను సక్రమంగా నిర్వహించకపోవడం
3) అవసరమైన విధులు, నిధులను అధికారులకు ఇవ్వకపోవడం
4) పైవన్నీ

13. గ్రామసభకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
1) 1994లో ప్రకరణ 243 (ఎ) పంచాయతీ చట్టం సెక్షన్ 6 ప్రకారం ఏర్పాటు
2) ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది
3) గ్రామ పంచాయతీ గ్రామసభకు జవాబుదారీగా ఉంటుంది
4) పైవన్నీ సరైనవే

14. కిందివాటిలో గ్రామపంచాయతీ తప్పనిసరి విధి ఏది?
1) గ్రామ పారిశుధ్య నిర్వహణ
2) జనన, మరణాల నమోదు
3) స్మశాన వాటికల నిర్వహణ
4) పైవన్నీ

15. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పొందుపరిచిన అధికరణలోని లేని అంశం ఏది?
1) మూడంచెల పంచాయతీ వ్యవస్థ
2) కుల పంచాయతీల స్థాపన
3) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల వారికి స్థానాల్లో రిజర్వేషన్
4) రాష్ట్ర ఎన్నికల సంఘాల స్థాపన

16. పంచాయతీరాజ్‌పై అశోక్‌మెహతా కమిటీని నియమించినప్పుడు భారత ప్రధాని ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మొరార్జీ దేశాయ్
3) చౌదరి చరణ్‌సింగ్ 4) వీపీ సింగ్

17. 1964లో భారతదేశంలో నెలకొల్పిన తొలి పట్టణాభివృద్ధి సంస్థ ఏది?
1) ఢిల్లీ 2) బాంబే
3) మద్రాస్ 4) హైదరాబాద్

18. కిందివాటిలో గ్రామపంచాయతీ అధికారం ఏది?
1) పన్నులు విధించడం, ఖర్చు చేయడం
2) శాంతిభద్రతలను కాపాడటం
3) ప్రభుత్వం నుంచి గ్రాంటులు పొందే అధికారం ఉంది
4) ప్రభుత్వం అనుమతి పొందిన విధంగా పన్నులు, ఫీజుల వసూళ్లు, ఖర్చు చేయడం



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

పాలిటీ

19. చట్ట ప్రకారం క్రమం తప్పకుండా గ్రామ పంచాయతీలను ఎవరు ఆడిట్ చేస్తారు?
1) భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
2) స్టేట్ ఆడిట్ సంచాలకులు
3) అకౌంటెంట్ జనరల్
4) ట్రెజరీలు, లెక్కల సంచాలకులు

20. గాంధీజీ అధికార వికేంద్రీకరణకు మద్దతు తెలపడానికి కారణం?
1) వికేంద్రీకరణ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడం
2) భారతదేశంలో గతంలో అధికార వికేంద్రీకరణ ఉంది
3) వికేంద్రీకరణ పారిశ్రామిక ప్రగతికి దారితీస్తుంది
4) వికేంద్రీకరణ మతతత్వ పోకడలను నివారిస్తుంది

21. కిందివాటిలో గ్రామ పంచాయతీ విధించి, వసూలు చేసే పన్ను ఏది?
1) ఆదాయ పన్ను 2) అమ్మకం పన్ను
3) వృత్తి పన్ను 4) ఇంటి పన్ను

22. మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?
1) కార్యనిర్వాహక విభాగం
2) చర్చా విభాగం 3) న్యాయ విభాగం
4) అర్ధ న్యాయ విభాగం

23. సర్పంచ్‌ను ఏ విధంగా తొలగిస్తారు?
1) అవిశ్వాస తీర్మానం
2) మండల పరిషత్ తీర్మానం
3) గ్రామసభ తీర్మానం
4) జిల్లా కలెక్టర్ ఆదేశం

24. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కిందివాటిలో తొలిసారిగా ఏ స్థానిక ప్రభుత్వ వ్యవస్థను అమలు చేశారు?
1) మండల వ్యవస్థ
2) పంచాయతీరాజ్ వ్యవస్థ
3) మున్సిపల్ వ్యవస్థ 4) పైవన్నీ

25. నోటిఫైడ్ ఏరియా కమిటీ స్థాపన?
1) రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా తన గెజిట్‌లో ప్రకటించాలి
2) మున్సిపల్ కమిషనర్ ఆమోదం తప్పనిసరి
3) జిల్లా కలెక్టర్ ఆమోదం తప్పనిసరి
4) పైవేవీకాదు

26. జిల్లా పరిషత్.. అభివృద్ధి పనులతోపాటు కిందివాటిలో దేనికి కూడా బాధ్యత వహిస్తుంది?
1) నియంత్రణ పనులు
2) సాధారణ నిర్వర్తిత పనులు
3) పై రెండూ 4) పైవేవీ కాదు

27. బల్వంతరాయ్ మెహతా కమిటీని దేని పనితీరును అధ్యయనం చేయడానికి నియమించారు?
1) ప్రజాస్వామ్య వికేంద్రీకరణ
2) పంచాయతీరాజ్ వ్యవస్థ
3) గ్రామీణాభివృద్ధి పాలన
4) సమాజాభివృద్ధి కార్యక్రమం

28. కిందివాటిలో ప్రజాస్వామ వికేంద్రీకరణకు జరిగిన ప్రయత్నం ఏది?
1) సమాజాభివృద్ధి కార్యక్రమం
2) జాతీయ విస్తరణ సేవ
3) పంచాయతీరాజ్ వ్యవస్థ 4) పైవన్నీ

29. గ్రామసభకు గ్రామపంచాయతీ సభ్యులను రీకాల్ చేసే అధికారాన్ని ఇచ్చిన రాష్ట్రం?
1) పశ్చిమ బెంగాల్ 2) మధ్యప్రదేశ్
3) కర్ణాటక 4) ఒడిశా

30. పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటు?
1) రాష్ట్ర శాసనసభ రూపొందించిన చట్టం ద్వారా
2) పార్లమెంటు రూపొందించిన చట్టం ద్వారా
3) ప్రభుత్వ కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా
4) భారత రాజ్యాంగం ద్వారా

31. 73, 74వ రాజ్యాంగ సవరణల ఉమ్మడి లక్షణాలు ఏవి?
1) ఎస్సీ, ఎస్టీ, స్త్రీలకు తప్పనిసరి రిజర్వేషన్లు, బీసీలకు ఐచ్ఛిక రిజర్వేషన్లు
2) స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు. రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య ఆదాయ పంపిణీ సూచనకు రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు
3) జమ్ముకశ్మీర్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం, మణిపూర్‌ల్లోని కొండ ప్రాంతాలకు, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాకు, నిబంధన 244లోని షెడ్యూల్డ్ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు ఈ సవరణలు వర్తించవు
4) పైవన్నీ

32. కిందివాటిలో సరైంది ఏది?
1) పంచాయతీరాజ్ సంస్థలను స్ఫూర్తిమంతంగా, స్వయంపోషకత్వంగా, స్వావలంబనతో రూపొందించాలని సర్కారియా సంఘం పేర్కొంది. దేశానికి అవసరమయ్యే పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేయాలని ఈ కమిటీ సిఫారసు చేసింది.
2) 1988లో పి.కె.తుంగన్ నాయకత్వంలో రాజీవ్‌గాంధీ ఒక పార్లమెంటరీ ఉప సంఘాన్ని నియమించారు
3) జిల్లా ప్రణాళికల రూపకల్పనలో అనుసరించిన పాలనా రాజకీయ వ్యవస్థ ఏర్పాటును సూచించాలని ఆ ఉప సంఘాన్ని కోరారు
4) పైవన్నీ సరైనవే

33. కిందివాటిలో సరైంది ఏది?
1) మౌర్యుల కాలంలో గ్రామాధికారిని గ్రామణ్ అని 10 గ్రామాలను పరిపాలించే గ్రామాధికారిని దశగ్రామణ్ అని పిలిచేవారు
2) చోళుల పరిపాలన కాలంలో స్థానిక పాలన పటిష్టంగా ఉన్నట్టు మొదటి పరాంతకుడు వేసిన ఉత్తర మేరూర్ శాసనం తెలియజేస్తోంది
3) రాయల్ కమిషన్ సిఫారసుల మేరకు 1909 మింటో - మార్లే సంస్కరణల చట్టం ప్రకారం స్థానిక సంస్థలకు ప్రతినిధులను ఎన్నుకునే విధానం వచ్చింది
4) పైవన్నీ సరైనవే

34. అశోక్ మెహతా కమిటీకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1977 డిసెంబర్‌లో అప్పటి జనతా ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను సమీక్షించడానికి అశోక్ మెహతా కమిటీని నియమించింది. ఈ కమిటీ 132 సిఫారసులతో 1978 ఆగస్టులో నివేదికను సమర్పించింది.
2) మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ స్థానంలో రెండంచెల పంచాయతీని ఏర్పాటు చేయాలి. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్, 15000-20,000 జనాభా ఉన్న గ్రామాలను మండల పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి
3) రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను రద్దు చేస్తే ఆరు నెలల్లోపు ఎన్నికలు నిర్వహించాలి. అశోక్ మెహతా కమిటీ సూచన మేరకు మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం కర్ణాటక, రెండో స్థానం ఆంధ్రప్రదేశ్
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4;	2) 4;	3) 3;	4) 2;
5) 4;	6) 2;	7) 1;	8) 4;
9) 1;	10) 4;	11) 3;	12) 4;
13) 4;	14) 4;	15) 2;	16) 2;
17) 1;	18) 4;	19) 2;	20) 1;
21) 4;	22) 2;	23) 4;	24) 2;
25) 1;	26) 3;	27) 4;	28) 4;
29) 2;	30) 1;	31) 4;	32) 4;
33) 4;	34) 4.		

ప్రవేశాలు

ఎన్‌పీటీఐ - నాగ్‌పూర్‌లో పీజీడీసీ కోర్సు

నేషనల్ పవర్ ప్లాంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ - (ఎన్‌పీటీఐ) - నాగ్‌పూర్.. ఏడాది వ్యవధి ఉన్న పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సు (థర్మల్ పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్) కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అర్హత: మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (ఈఈఈ)/పవర్ ఇంజనీరింగ్‌లో బీటెక్/బీఈ లేదా తత్సమానం. ఆయా కోర్సులు ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులే.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ఎన్‌పీటీఐ నాగ్‌పూర్ పేరిట నాగ్‌పూర్‌లో చెల్లేలా తీసిన రూ.1500 డీడీతోపాటు దరఖాస్తు ప్రింటవుట్‌ను 'ద ప్రిన్సిపాల్ డైరెక్టర్, నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్), సౌత్ అంబజారి రోడ్, గోపాల్ నగర్, నాగ్‌పూర్-440022'కు పంపాలి.

ముఖ్య తేదీలు

ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు: మే 11, 2018 నుంచి జూన్ 10, 2018 వరకు
ప్రవేశపరీక్ష: జూలై 3, 2018
వెబ్‌సైట్: w

జన్మభూమిలో సమస్యల వెల్లువ

అమడగూరు జనవరి 04 (మనం న్యూస్) : అమడగూరు మండలం, జె.కె.పల్లి పంచాయితీలో గురువారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్.పి.టి.సి. పొట్టా ఉమాదేవి, ఎం.పి.పి. వెంటరమణమ్మ, స్పెషల్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వరు మాట్లాడుతూ ఉపాధి హామి, ఫించన్, రేషన్ కార్డులు, యన్.టి.ఆర్. గృహాలు, ఋణమాఫి తదితర సమస్యలపై ఏమైన ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ప్రజలు ఫించన్, రేషన్‌కార్డులు, ఋణమాఫి, పంటనష్టపరిహారం కొందరికి మాత్రమే మంజూరు అయింది. ఇంకా కొంత మందికి మంజూరు కాలేదని ఆయా శాఖల అధికారులకు జన్మభూమిలో వినతులు అందజేసారు. ఈ విషయంపై స్పందించిన అధికారులు జన్మభూమిలో వచ్చిన సమస్యలను ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని స్పెషల్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, ఎం.పి.డి.ఓ. చంద్రారెడ్డికి తెలిపారు. అదే విధంగా జడ్.పి.టి.సి. ఉమాదేవి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తొమ్మిది గ్రామ పంచాయితీలలో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు సంక్రాంతి కానుకగా కిట్‌లు అందజేస్తారని ప్రజలకు తెలిపారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య నిర్మూలన కోసం ప్రతి ఒక్క కార్డుదారులు వ్యక్తిగత మరుగుదొడ్లును తప్పనిసరిగా నిర్మించుకోవాలని ఆమె తెలిపారు. అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఫించను కొసం అర్జీలు ఇచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి. ఉమాదేవి, ఎం.పి.పి. వెంకటరమణమ్మ, సర్పంచ్ ప్రభావతమ్మ, ఎం.పి.డి.ఓ. చంద్రారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రామాసుబ్బారెడ్డి, తహసీల్దార్ సుబ్బలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొండకమర్లలో జన్మభూమి

ఓబుళదేవరచెరువు జనవరి 04 (మనం న్యూస్) : మండల పరిధిలోని కొండకమర్లలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం శుక్రవారం జరుగుతుందని తహసీల్దారు ఎల్.రెడ్డి, ఎం.పి.డి.ఓ. నాగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి, ఎం.పి. నిమ్మల కిష్టప్ప, జడ్.పి. ఛైర్మెన్ పూల నాగరాజు హాజరవుతున్నారని కావున అధికారులందరు తప్పక హాజరు కావాలని వారు కోరారు.

నేడు కొండకమర్లకు చీఫ్‌విప్ పల్లె రాక

ఓబుళదేవరచెరువు జనవరి 04 (మనం న్యూస్) : మండలంలోని కొండ కమర్లలో రాష్ట్ర మైనారిటీ కార్పోరేషన్ డైరెక్టర్ అల్లాబకష్ స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎం.పి.పి. ఇస్మాయిల్ తదితరులు మాట్లాడుతూ కొండకమర్లలో ఏర్పాటు చేసిన ఎన్.టి.ఆర్. విగ్ర హ ఆవిష్కరణకు ప్రభుత్వ చీఫ్‌విప్ స్థానిక ఎమ్మెల్యే పల్లెరఘునాథరెడ్డి, హిందూపురం ఎం.పి. నిమ్మలకిష్టప్ప, అనంతపురం జడ్.పి. ఛైర్మెన్ పూల నాగరాజు, తదితరులు హాజరు అవతారు. కావున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఉదయం 10 గంటలకు ఎన్.టి.ఆర్. విగ్రాహా ఆవిష్కరణ కార్యక్రమం ఉన్నందువలన ప్రతి ఒక్కరు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు

అమడగూరు జనవరి 04 (మనం న్యూస్) : మండల పరిధిలోని జె.కె.పల్లి గ్రామ పంచాయితీలలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు సామూహిక స్త్రీమంతాలు ఏడు నెలలు ఉన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ప్రభావతమ్మ, గర్భవతులకు పూలు, పండ్లు, గాజులు, పసుపు, కుంకుమ అందజేసారు. ఐ.సి.డి.యస్. సూపర్ లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల ద్వారా గర్భవతులకు పౌష్టికాహారం క్రింద పాలు, గుడ్లను పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా చిన్నపిల్లలకు మరియు గర్భవతులకు బాలామృతం ద్వారా సమగ్రశిశు అభివద్దికొరకు పిల్లలకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బలక్ష్మమ్మ, ఎం.పి.డి.ఓ. చంద్రారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, జడ్.పి.టిసి. ఉమాదేవి, ఎం.పి.పి. వెంకటరమణమ్మ, ఐ.సి.డి.యస్. సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమం



ఫోటోరైటప్ జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎం.పి.పి. ఇస్మాయిల్

ఓబుళదేవరచెరువు జనవరి 04 (మనం న్యూస్) : ఓ.డి.చెరువు మండల పరిధిలోని డబురువారిపల్లి పంచాయితీ, మామిళ్ళకుంట్లపల్లి పంచాయితీలలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఎం.పి.పి. ఇస్మాయిల్, జడ్.పి.టి.సి. ఓబుళరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్లు, రేషన్‌కార్డులు, మంజూరు చేస్తామన్నారు. రైతు పథకం ద్వారా సబ్సిడీ రూపంలో రైతులకు ట్రాక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం అంధిస్తుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కరించెందు కోసమే అధికారులను, ప్రజా ప్రతినిధులను మీ ముందకు తీసుకువచ్చే కార్యక్రమమే జన్మభూమి మా ఊరు కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్, జడ్.పి.టి.సి. ఓబుళరెడ్డి, ఎం.పి.పి. ఇస్మాయిల్, వైస్. ఎం.పి.పి. ఇందిరమ్మ, తహసీల్దార్ ఎల్.రెడ్డి, ఎం.పి.డి.ఓ. నాగరాజు, డబురువారిపల్లి సర్పంచ్ బిందుమాదవి, మామిళ్ళకుంట్లపల్లి సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, అన్ని శాఖల అధికారులు, తేదేపా నాయకులు బాలిరెడ్డి, నరసింహారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వంకమద్దిలో జన్మభూమి మా ఊరు



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్



సామూహిక స్త్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్

నంబులపూలకుంట జనవరి 04 (మనం న్యూస్) : నంబులపూలకుంట, వంకమద్ది జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పంచాయితీ పరిధిలోని అర్హులైన ప్రజలకు సమస్యలను పరిష్కరించుకునేదానికి జన్మభూమి మా ఊరు కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కుళ్లాయమ్మ తెలిపారు. ఈ పాసుపుస్తకాలు రెండు పంపిణీ చేసారు. అలాగే అంగన్‌వాడీ ఆధ్వర్యంలో మహిళలకు సామూహిక స్త్రీమంతాలు జరిగాయి. వారికి పూలు, పండ్లు, పసుపు, కుంకుమ అందజేసారు. చంద్రన్న భీమా స్కాలర్‌షిప్ 26 మంది విద్యార్థులకు వారి అకౌంట్లలో జమ చేసారు. మొత్తం రూ. 31,200/-లు. కొత్త రేషన్ కార్డులు పది పంపిణీ చేసారు. ఈ కార్యక్రమములో అధికారులు ప్రత్యేక అధికారి రాజేంద్ర ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ క్రిష్ణప్రసాద్, వెలుగుసిబ్బంది డా॥ ప్రియాంక, హెల్త్ సూపర్‌వైజర్ రవిశంకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో అధికారులకు పట్టపగలే చుక్కలు



గాండ్లపెంట ఎపిఎంను నిలదీస్తున్న గ్రామస్థులు

గాండ్లపెంట జనవరి 04 (మనం న్యూస్) : జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో కటారుపల్లిలో ఎపీఎం పద్మావతమ్మ సంఘాల గురించి మాట్లాడుతుండగా సభలో కొంతమంది సభ్యురాల్లు లేసి సభలో మాట్లాడే అర్హత మీకు లేదు గ్రామ సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేసేసారు. ఏ రోజు ఎపీఎం కాని, సీసీలు కాని, గ్రామ సంఘాలకు రావడంలేదు. అలాంటప్పుడు మీరు ఏం మొహం పెట్టుకొని జన్మభూమికి వచ్చారని నిలధీసారు. స్పెషల్ ఆఫీసర్ వన్నూరప్ప తరువాత చర్చిదామని సమస్యను పక్కదారి పట్టించారు. ఈ రోజు కటారుపల్లిలో ఐకెపి అధికారులను నిన్న హౌసింగ్ ఎ.ఇ. షామీర్‌బాషను వేపరాళ్ళలో మొన్న జీనులకుంటలో ఫించను ఇవ్వలేదని తహసీల్దార్‌ని గ్రామస్థులు నిలదీసారు. దీనితో అధికారులకు ఎప్పుడు ఏ సమస్య వస్తుందోనని ఆందోళనలో ఉన్నారు. మొత్తానికి జన్మభూమి కార్యక్రమం అధికారులకు పట్టపగలే చుక్కలు చూపిస్తునది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష, కటారుపల్లి సర్పంచ్, జడ్.పి.టి.సి., ఎమ్మెర్వో శ్రీనివాసులు, స్పెషల్ ఆఫీసర్ వన్నూరప్ప, వ్యవసాయ అధికారి షాదాబ్, కరెంట్ ఎ.ఇ. గౌరిశంకర్, తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

27న జరిగే గిరిజనుల శంఖారావ బహిరంగ సభను జయప్రదం చేయండి



సభను జయప్రదం చేయాలని నినాదాలు చేస్తున్న గిరిజన నాయకులు

కదిరి జనవరి 04 (మనం న్యూస్) : ఈ నెల 27న అనంతపురం ఆర్ట్స్ కాలేజి మైదానంలో జరిగే గిరిజన శంఖారావం భహిరంగ సభను జయప్రదం చేయాలని గిరిజన విద్యార్థి సమైఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు భుక్యా రాంప్రసాద్‌నాయక్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు. ఆయన మాట్లాడుతూ గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలను ఆత్మగౌరవ సభలో భాగంగా చర్చించుకునేందుకు ఈ సభ చాలా ముఖ్యమని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలపైన పేదగిరిజనులపై ఈ పాలకులు చూపిస్తున్న కపట ప్రేమ గురించి చర్చించుకునేందుకు ఈ సభను జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు నాయక్, సతీష్‌నాయక్, శివశంకర్‌వరప్రసాద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న సాకే నరేష్

అనంతపురం న్యూటౌన్, జనవరి 4 మనం న్యూస్ : రాష్ట్రంలోని బీసీల సంక్షేమానికి కేంద్రంలో మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి (బీసీఆర్పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాకే నరేష్ మాట్లాడుతూ.. 58శాతం జనాభా ఉన్న బీసీలను పట్టించుకునే నాథుడు కరువయ్యారని, కేవలం ఓట్ల కోసం మాత్రమే వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, పార్లమెంట్‌లో చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి 110 వాగ్దానాలను ఇచ్చారని, ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. విద్యార్థుల స్కాలర్ షిప్‌లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌లో కోత విధించారన్నారు. బీసీలకు రూ.30 వేల కోట్లతో సబ్‌ప్లాన్ ఏమైందని ప్రశ్నించారు. బీసీ సంక్షేమ శాఖ, కార్పొ రేషన్లలో నిధులు లేక వెలవెలపోతున్నాయని, బీసీలకు మూడెకరాల భూమి ఇవ్వాలని, వసతి గృహాల్లో సన్నబియ్యం సరఫరా చేయాలని, జాతీయ బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించాలని, ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ నిరుద్యోగ యువతకు పరిశ్రమల స్థాపనకు 50శాతం సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు బీసీ సురేష్, ఉపాధ్యక్షులు సాంబశివుడు, నగర కార్యదర్శి మారుతీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చౌకదుకాణంపై కేసు నమోదు


రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

పెనుకొండ, జనవరి 4 మనం న్యూస్ : పెనుకొండ మండలం మునకమడుగు స్టోర్ నెంబర్ 23, గుట్టూరు 21లో ప్రభుత్వ చౌకధాన్యపు దుకాణాలపై దాడులు నిర్వహించారు. ప్రభుత్వ చౌకధాన్య పు దుకాణంలో వినియోగ దారుల కు తక్కువ తుకాలతో మోసం చేస్తున్న దుకాణాలపై కేసులు నమోదు చేసినట్లు తూనికలు, కొలతల శాఖ అధికారి శంకర్ తెలిపారు. సోషల్ మీడియాలో ఒక వినియోగదారునిపై దురుసుగా ప్రవర్తించారు అనే కథనంపై స్పందించి రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి ఫిర్యాదు మేరకు ఆకస్మిక తనిఖీలు చేశామన్నారు. తనిఖీలో భాగంగా తక్కువ తూకాలు ఉన్న రెండు కిలోల రాళ్లు రెండు, 5 కిలోల 1, రెండు కిలోల ఒకటి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. వినియోగదారులకు అసౌకర్యానికి గురిచేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు సురేష్ కుమార్ తెలిపారు. ఇలాంటి సంఘటనలు తమ దృష్టికి తెస్తే వినియోగదారులకు తక్షణ సహాయం చేస్తామని తెలిపారు.

బైబిల్ మిషనరీ సొసైటీ ఆశ్రమాన్ని సందర్శించిన 14వ బెటాలియన్ సభ్యులు



అనంతపురం రూరల్, జనవరి 4 మనం న్యూస్ : 14వ బెటాలియన్ ఏపీఎస్‌పి 2007 బ్యాచ్ పోలీస్ సిబ్బంది పదేళ్ల సర్వీస్ ముగించుకున్న ందున 2007 బ్యాచ్‌కు చెందిన 39 మంది సభ్యులు గురువారం బైబిల్ మిషనరీ సొసైటీ ఆశ్రమాన్ని సందర్శించారు. తమవంతుగా సుమారు 75 మంది పిల్లలకు రూ.లక్ష ఖర్చుపెట్టి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అలాగే పిల్లలతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. పిల్లలకు దుస్తులు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 14వ బెటాలియన్ ఏపీఎస్పీ కమాండెంట్ జగదీష్‌కుమార్ పాల్గొని మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ.. మంచి పని చేసిన 2007 బ్యాచ్ సిబ్బందిని అభినందించారు. అనంతరం బైబిల్ మిషనరీ సొసైటీ చైర్మన్ దేవదాస్ కమాండెంట్ జగదీష్‌ను పూలమాల, శాలువాతో సత్కరించారు.

సమాజ శ్రేయస్సు కాంక్షించే సంస్కృతిని కాపాడుకుందాం

- ప్రజలు మోడ్రన్ సినిమాలనే ఆదరిస్తున్నారు
- సాంప్రదాయ కళలవైపు యువత మళ్లాలి
- సినీ దర్శకులు, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ


మాట్లాడుతున్న తమ్మారెడ్డి భరద్వాజ

అనంతపురం, జనవరి 4 మనం ప్రతినిధి : మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు మోడ్రన్ చిత్రాల వైపు ఆకర్షితులవుతున్నారని, ప్రజాదరణ కలిగిన మోడ్రన్ చిత్రాలు వస్తున్నాయని సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ పేర్కొన్నారు. అన్ని రంగాలలో గ్లోబలైజేషన్ ప్రవేశించిన నేపథ్యంలో వ్యవస్థను మార్చగల శక్తి.. కళా ప్రదర్శనలకు ఉందని, సమ సమాజ శ్రేయస్సును కాంక్షించే సంస్కృతిని కాపాడుకోవడానికి ప్రజలందరూ కృషి చేయాలన్నారు. విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం అనంతపురంలోని ప్రెస్‌క్లబ్‌లో సంస్కృతి రంగం - నేటి సవాళ్లు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్ర నాయకురాలు డాక్టర్ ప్రగతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ.. కాలాను గుణంగా సాంస్కృతి రంగం మారుతోందన్నా రు. వ్యవస్థలో ప్రజలను ఆలోచింపజేసే శక్తి సినిమా రంగం, మీడియా, సోషల్ మీడియాకు ఉందన్నారు. అయితే గతంలో సినిమా రంగానికి నేటి సినిమా రంగానికి చాలా వ్యత్యాసం ఉంద న్నారు. గతంలోనూ మంచి ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రభావితం చేసే సినిమాలు వచ్చాయని, కొన్ని సమాజాన్ని తప్పుదోవ పట్టించే చిత్రాలు వచ్చాయన్నారు. అయితే ప్రజలు మంచి సినిమాలను ఆదరించేవారన్నారు. రానురాను ప్రజలు మోడ్రన్ టెక్నాలజీని అలవర్చుకుని మోడ్రన్ సినిమాలనే కోరుకుంటున్నారని, ఆదిశగా నిర్మాతలు, దర్శకులు, నటులు కథలకు అనుగుణంగా నటిస్తున్నారని చెప్పారు. మారుతున్న తరాలతోపాటు సంస్కృతి మారుతోందని స్పష్టం చేశారు. సమాజాన్ని తప్పుదోవపట్టించే సంస్కృతిని వీడనాడి సమ సమాజ స్థాపన కోసం, ఆరోగ్యవంతమైన వ్యవస్థ ఏర్పాటుకు సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఉండాలన్నారు. ఆయా ప్రాంతాల కళలు ఆవిర్భవం జరుగుతాయన్నారు. భాష, యాస ఏదైనా ప్రజలకు నచ్చితేనే ఆదరిస్తారన్నారు. ఒక ప్రాంత భాషకు అనుగుణంగా నిర్మించిన చిత్రాలు విజయవంతమైతే వాటి అనుగుణంగా మరిన్ని చిత్రాలు వస్తాయని, ఆదరణ లేకపోతే రావన్నా రు. కళలకు, కుల మతం బేధం ఉండదని, సమాజాన్ని ఆలోచింపజేసే మంచివైపు నడిపించే సంస్కృతి కళలు ప్రజాదరణ పొందినప్పుడే దేశం బాగుపడుతుందన్నారు. మన సంస్కృతిని విలువలను కాపాడుకోవడా నికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. నైతికను చాటడానికి ప్రజల్లో చైతన్యం నింపడానికి మీడియా, సినిమా రంగం, సోషల్ మీడియా పని చేయాలని కోరారు. ప్రజా నాట్య మండలి తెలంగాణా అధ్యక్షులు దేవేంద్ర మాట్లాడుతూ.. సమాజంలో మనిషి అనేవాడు ప్రతి ఒక్కరూ కమ్యూనిస్టుగానే ఉంటారని, తమ గొంతును స్వేచ్ఛగా ప్రకటించే హక్కును కోరుకుంటారని తెలిపారు. కానీ నేడు దేశంలో, రాష్ట్రంలో భావప్రకటనా స్వేచ్ఛ హరింపబడుతోందన్నారు. ప్రజల మధ్య ఏర్పడే సంబంధ బాంధవ్యాలే గొప్ప సంస్కృతి అన్నారు. ప్రజాస్వామ్య సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రామిక వర్గ భావజాలం సమానున్ని పక్షాన నిలుస్తుందన్నారు. పెట్టుబడిదారీ సంస్కృతి యాజమాన్యాలకు అనుకూలంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత సింగమనేని నారాయణ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, మానవతా అమర్‌నాథ్‌రెడ్డి, రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, నగర కార్యదర్శి నాగేంద్రకుమార్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల మనోభావాలు దెబ్బతీస్తే ఊరుకోం

- ఆర్పీఎస్ వ్యవస్థాపకులు జి.నాగరాజు
- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం


కేంద్రప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఆర్పీఎస్ నాయకులు

అనంతపురం టౌన్, జనవరి 4 మనం న్యూస్ : దేశంలోని మెజార్టీ ప్రజలైన బహుజ నుల మనోభావాలను దెబ్బతీసేలా కేంద్రం ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకునేది లేదని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు జి.నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం అనంతపురం నగరంలోని జిల్లా ఎలిషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ దేశంలో ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించి న రాజ్యాంగం పట్ల కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులు, పార్లమెంట్ సభ్యులు చేస్తున్న వ్యాఖ్యలు బహుజనుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. ముఖ్యంగా కేంద్ర మంత్రి హెగ్డే రాజ్యాంగాన్ని మార్చడానికే బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యానించి దేశ అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడిన మాటలను ప్రధాని నరేంద్రమోడీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. అదేవిధంగా బీజేపీ ఎంపీ సుబ్రమణ్యంస్వామి వ్యాఖ్యలపైన, ఎంపీ నేపాల్‌సింగ్ సైనికుల పట్ల చేసిన వ్యాఖ్యలపైన, దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులపైన మౌనం వీడని నరేంద్రమోడీ, కేంద్ర ప్రభుత్వం యొక్క చర్యలను వ్యతిరేకిస్తున్నామ న్నారు. దేశంలోని దళిత, గిరిజన, మైనార్టీ, బలహీన వర్గాలను అణచివేసే కుట్రలకు బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా ఈ వర్గాల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించే ప్రయత్నాన్ని విద్వేష చర్యలను నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్పీఎస్ జాతీయ నాయకులు చక్రధర్ యాదవ్, బాలరాజు, జిట్టా రామ్మోహన్, జిల్లా అధ్యక్షులు సుధాకర్ యాదవ్, కార్యదర్శులు బోనాల రఫి, ఉజ్వల్, యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ వశికేరి రమేష్, జిల్లా యువజన అధ్యక్ష, కార్యదర్శులు సాకే సుబ్బరాయుడు, దండు కేశవ, విద్యార్థి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురబ యశ్వంత్‌కుమార్, సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే జన్మభూమి-మాఊరు


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ జయలక్ష్మి

పామిడి, జనవరి 4 మనం న్యూస్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకోసం జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించినట్లు జెడ్పీటీసీ జయలక్ష్మి పేర్కొన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు గురువారం మండల పరిధిలోని సొరకాయలపేట, ఎద్దులపల్లి గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయాలన్నదే తెదేపా ధ్యేయమన్నారు. పార్టీలకతీతంగా అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు. చంద్రన్న ప్రభుత్వం ప్రజల సంక్షేమాభివృద్ధికై ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఎన్టీఆర్ వైద్యసేవ, చంద్రన్న బీమా, రేషన్‌కార్డుల పంపిణీ లాంటి సంక్షేమ పథకాలను రూపొందించి విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో రమేష్‌నాయక్, ఎంపీపీ సుమిత్రమ్మ, మండల కన్వీనర్ మునలరెడ్డి, జిల్లా తెలుగు యువత కార్యదర్శి శివశంకర్, పొళ్యం నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మృగాడికి జీవిత ఖైదు



- కన్నకూతురిపై అత్యాచారం కేసులో కోర్టు తీర్పు - రూ.లక్ష జరిమానా కట్టనిపక్షంలో మరో ఆర్నెళ్లు జైలు శిక్ష
- అత్యాచారం జరిగిన ఐదు నెలల్లోపే నిందితుడికి శిక్ష - ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో వేగవంతంగా శిక్షపడిన కేసుగా మేధావుల అభివర్ణన
- కళ్యాణదుర్గం డీఎస్పీ వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేయడంతోనే సకాలంలో శిక్ష

అనంతపురం, జనవరి 4 మనం ప్రతినిధి: కన్న కూతురిపై అత్యాచారానికి ఒడిగట్టిన ఓ తండ్రికి జీవిత ఖైదు పడింది. దీంతోపాటు రూ.లక్ష జరిమానా.. ఆ మొత్తం చెల్లించకుంటే మరో ఆర్నెళ్లు జైలు శిక్ష అనుభవించాలని తీర్పు వెలువడింది. ఈ మేరకు అనంతపురం జిల్లా జడ్జి శశిధర్‌రెడ్డి గురువారం తీర్పు చెప్పారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అతి వేగవంతంగా జీవిత ఖైదు పడిన కేసుగా మేధావి వర్గాలు పేర్కొంటున్నాయి. వివరాలిలా ఉన్నాయి.. కంబదూరు మండల కేంద్రానికి చెందిన యాపీ రామాంజనేయులుకు జీవిత ఖైదు, రూ.లక్ష జరిమానా విధించారు. యాపీ రామాంజనేయులు కూతురు అక్కడే ఓ పాఠశాలలో చదువుతోంది. గత ఆగస్టు 6వ తేదీన ఇతని భార్య ఊరుకెళ్లింది. ఆ సమయంలో పాఠశాల వద్దకు వెళ్లి తన కూతురు వేరే ఊరికెళ్లాలని ఉపాధ్యాయులతో నమ్మబలికి ఇంటికి తీసికొచ్చాడు. తలుపు గడియ పెట్టి ఆ బాలికపై అత్యాచారం చేశాడు. ఏడ్చినా.. నోట్లో గుడ్డలు కుక్కి అత్యాచారం చేయడమే కాకుండా ఆ విషయం ఎవరితోనైనా చెబితే చంపుతా నని బెదిరించాడు. ఆ బాలిక భయంతో ఉండిపోయింది. ఊరికెళ్లిన తల్లి ఆ మరుసటి రోజు తిరిగి ఇంటికి రావడంతో తనకు జరిగిన అఘాయిత్యం గురించి అభం శుభం తెలియని ఆ చిన్నారి వివరించింది. ఈ విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం డీఎస్పీ టీఎస్ వెంకటరమణ హుటాహుటిన కంబదూరుకు వెళ్లి విచారించాడు. బాధిత బాలిక ఫిర్యాదు మేరకు క్రైం నెంబర్ 49/2017 యు/ఎస్ 376(ఎఫ్) (ఐ) ఐపీసీ, సెక్షన్ 5(1) (ఎన్) ఆర్/డబ్ల్యూ 6 ఆఫ్ పీవోసీఎస్‌వో యాక్ట్ ఆఫ్ కంబదూరు పీఎస్ కేసు నమోదు చేశారు. చిన్నారిని వెంటనే వైద్య పరీక్షలు నిమిత్తం అనంతపురం సర్వజన ఆసుపత్రికి పంపారు. కేసు దర్యాప్తు ప్రారంభించి నిందితుడిని అరెస్టు చేశారు. దర్యాప్తు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఛార్జిషీటు దాఖలు చేశారు. కోర్టు విచారణకు ఆటంకం కలగకుండా కళ్యాణదుర్గం డీఎస్పీ తనకు మంజూరైన సెలవును సైతం పక్కనపెట్టి కోర్టులో హాజరై సాక్ష్యం ఇచ్చారు. ఈ క్రమంలో గురువారం జిల్లా జడ్జి శశిధర్‌రెడ్డి కేసు పూర్వాపరాలు నిశితంగా పరిశీలించి నిందితుడికి జీవిత ఖైదు, రూ.లక్ష జరిమానా.. ఈ మొత్తం చెల్లించకపోతే మరో ఆర్నెళ్లు జైలు శిక్ష అనుభవించాలని తీర్పు వెలువరించారు. అత్యంత వేగవంతంగా కేసు దర్యాప్తు పూర్తి చేసి సభ్యసమాజం తలదించుకునేలా వ్యవహరించిన మృగాడికి శిక్ష పడేందుకు కృషి చేసిన కళ్యాణదుర్గం డీఎస్పీ టీఎస్ వెంకటరమణను జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

వైఎస్సార్సీపీతోనే ప్రజా సంక్షేమం

మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం, జనవరి 04, మనం న్యూస్: వైఎస్సార్‌సీపీతోనే ప్రజా సంక్షేమని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అన్నారు. డీ. హీరేహాల్ మండలంలోని నాగలాపురం, తిమ్మాపురం గ్రామాల్లో పల్లె నిద్ర, రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సమస్యల గురించి పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల వెంట తామెప్పుడూ ఉంటామ న్నారు. కల్లబొల్లి మాటాలతో కాలక్షేపం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం వారి కార్యకర్తలకే దోచిపె డుతోందని, సామాన్య ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని గెలుపించు కోవాలన్నారు. గతంలో ఏనాయకుడూ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ప్రజలు నివసించే ప్రాంతాలకు వెళ్లి రాత్రివేళ వారితో కలిసి నిద్రించలేదన్నారు. తమ ప్రజలతో మమేకమవడానికి ఈ పల్లెనిద్ర చేపట్టిందని ఆయన తెలియజేశారు.

నేడు పూలచెర్లలో పలెనిద్ర....

కణేకల్లు మండలంలోని పూలచెర్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు రామచంద్రారెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



రచ్చబండ కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న కాపు రామచంద్రారెడ్డి

గ్రామ సమస్యలను తెలుసుకోవడానికే జన్మభూమి

ఎంపీపీ బొజ్జప్ప

మడకశిర, జనవరి 04, మనం న్యూస్: గ్రామ సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జన్మభూమి – మా ఊరు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గురువారం మండల పరిధిలోని ఛత్ర, బుళ్ళసముద్రం గ్రామ పంచాయితీలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని ఎంపీడీఓ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి సంక్రాంతి కానుకలు అందజేసి, జన్మభూమి కార్యక్రమం ఉద్దేశ్యం, లక్ష్యం, ఉపయోగం తదితర అంశాలపై గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఛత్ర గ్రామ పంచాయితీలో అర్హులైన వారికి పథకాలు అందడం లేదని ఎంపీపీ, ఎంపీడీఓ దృష్టికి తీసుకొచ్చారు. కొంతసేపు గ్రామ ప్రజలకు అధికారుల మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామ సమస్యలను తెలుసుకోవడానికి జన్మభూమి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి గ్రామ ప్రజలను చైతన్యవంతం చేయడమే ప్రభుత్వం ఉద్దేశ్యమన్నారు. అనంతరం సీడీపీఓ ఆధ్వర్యంలో గర్భవతులకు సీమంతాలు ఏర్పాటు చేశారు. ఆరోగ్యశాఖ సిబ్బంది హాజరై ప్రజలకు చికిత్స, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బొజ్జప్ప, సీడీపీఓ ఇందిరాదేవి, నరసేగౌడ, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ బొజ్జప్ప

నిరుద్యోగ యువతి, యువకులకు సదావకాశం

మడకశిర, జనవరి 07, మనం న్యూస్: మడకశిర పట్టణంలోని ఫోర్డ్ సంస్థ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ సహకారంతో ఎస్సీ యువతి, యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విద్యార్హత ఇంటర్మీడియట్, డిగ్రీ వరు చదువుకున్న నిరుద్యోగ యువతి, యువకులు ఈ ఉచితంగా ఒక నెల కంప్యూటర్ శిక్షణ పొందిన తరువాత బెంగళూరు, దొడ్డబళ్ళాపురం ప్రాంతాల్లో ఆఫీసు అసిస్టెంట్‌గా ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది. కావున ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణను పొంది జీవనోపాధి పెంపొందించుకోవాలని ఫోర్డ్ సంస్థ అధ్యక్షులు బదరిష్, సిబ్బంది మహలింగప్ప, హనుమంతరాయప్ప గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 97011 73405, 94949 72502 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా వారు తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

యాడికి , జనవరి 5, మనం న్యూస్ : ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని గురువారం విద్యార్థులు ప్లేకార్డ్సు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ బ్రహ్మయ్య, ప్రత్యేక అధికారి పవన్‌కుమార్, ఎంపీడీఓ యోగానందరెడ్డిలు విద్యార్థులతో కలిసి స్థానిక పాత పోలీస్ స్టేషన్ దగ్గరి నుంచి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా వందశాతం పరిశుభ్రత వస్తుందన్నారు. ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో భారీ వాహనాలు రావడంతో విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు దగ్గర ఉండి ర్యాలీ పూర్తి చేయాల్సిన సమయంలో రోడ్డుపైకి రాగానే మండల అధికారులు వారి వాహనాల్లో వెళ్లిపోయారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కింది స్థాయి సిబ్బంది ర్యాలీని ముందుకు నడిపించారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల రాస్తారోకో

అనంతపురం, జనవరి 4 మనం న్యూస్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం అన్యాయమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు జగ్గల ప్రకాష్ అన్నారు. మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక ఓవర్‌బ్రిడ్జి వద్ద నిరసనగా రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వర్గీకరణకు కృషి చేస్తానని ప్రభుత్వాలు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. ఉపవాస దీక్ష చేయడాన్ని జీర్ణించుకోలేని తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసులను ఉసిగొల్పి అరెస్టు చేయడం బాధాకరమన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, ఎస్సీ వర్గీకరణ చేసి పెద్ద మాదిగ అవుతానని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తూరు రామకృష్ణ, సాకే చౌడప్ప, సూరి, రాజశేఖర్, మధు, గంగాధర్, మనోహర్, మెచ్చిరి జయప్రకాష్, వెంకటేష్, రమేష్

ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెరగాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మణిగాంధి



జన్మభూమి కార్యక్రమానికి హాజరైన ప్రజలు

ప్రజాప్రతి నిధుల ఐక్యతతో గ్రామాల అభివృద్ధి

పెంచికలపాడు జన్మభూమిలో ఎమ్మెల్యే యం.మణిగాంధి

గూడూరు, జనవరి 04,మనం న్యూస్ః ప్రభుత్వం నిరుపేదల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధికి సంబందించిన అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాలని ఎమ్మెల్యే యం మణిగాంధి స్పష్టం చేసారు. ఐదవ విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పెంచికలపాడు గ్రామంలో సర్పంచు పుల్లమ్మ అధ్యక్షతన జరిగే జన్మభూమి సభలో ఎమ్మెల్యే మణిగాంధి, మాజి ఎమ్మెల్యే కొత్తకోటప్రకాష్‌రెడ్డి, నియోకవర్గ డిప్యూటి కలెక్టర్ మల్లికార్జున, రాష్ట్ర హెల్త్ కమీషనర్ విజయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు బికె నాగజ్యోతి, మండల అధ్యక్షురాలు కే ఈశ్వరమ్మ, టీడీపీ సీనియర్ నాయకలు డి సుందరాజు ఎన్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట డైరెక్టర్ సత్రం రామకృష్ణుడు, జన్మభూమి కార్యక్రమం ప్రత్యేక అధికారి కళ్యాణ్ పాల్గొన్నారు. జన్మభూమి సభలో ముందుగా గ్రామాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలపై ఆయా శాఖల అధికారులు వేధికలో వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మణిగాంధి మాట్లాడుతూ టీడీపీ ప్రజాప్రతినిధులు ఐక్యతతో గ్రామాల అభివృద్ధికి సహకరించినప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి మంచి గుర్తింపు వస్తుందని వారు తెలియజేసారు. స్థానిక ఎంపీటీసీ, సర్పంచు, ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు కలసికట్టుగా ప్రజలకు సేవలందించి ప్రజల్లో స్థిరస్థాయిగా నిలవాలని వారన్నారు. కొత్తకోట ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంలో గూడూరు నుండి కొత్తకోట గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 9 కోట్ల నిధులతో టెండర్ పూర్తైందని సంక్రాంతి తరువాత పనులు ప్రారంభిస్తున్నట్లు సమావేశంలో గుర్తు చేసారు . డిప్యూటి కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ఈ నెల 11 లోపే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన లబ్దిదారులు జన్మభూమి కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకుని లబ్దిపొందవచ్చన్నారు. అలాగే కొత్తగా మంజూరైన పింఛన్, రేషన్ కార్డులు, విధ్యార్ధులకు స్కాలర్‌షిప్, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేసి సంప్రదాయ వస్తువులను మహిళ అధికారులు అందజేసారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శివశంకర్ నాయక్, ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరెడ్డి, ఏఓ మాధురి, పిఆర్ఏఈ రాంమోహన్, గూడూరు టీడీపీ నాయకులు నాగప్పయాదవ్, హనుమంతు, కో-అప్షన్ సభ్యులు డాభ దస్తగిరి, మాజి సర్పంచు సుంకయ్య, ఉప సర్పంచు బజారి, సోసైటి బ్యాంక్ డైరెక్టర్ బ్రహ్మయ్య, ఐసీడిఎస్ కళ్యాణీ, వెలుగు ఏపిఎమ్ శ్రీనివాసగౌడు, మాజీ ఎంపీటీసీ కృష్ణ, టీడీపీ నాయకులు గుడిపాడు మహేశ్వరెడ్డి, పంచాయితీ సెక్రేటరి గట్టన్న, ఏపిఓ విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు



ఇరుముడితో బయలుదేరిన స్వాములు

దేవనకొండ, జనవరి 04, మనం న్యూస్ : మండల కేంద్రమైన దేవనకొండ నందు అయ్యప్ప స్వామి మాల ధరించిన అయ్యప్ప స్వాములు ఇరుముడితో గురువారం శబరిమలకు బయలుదేరారు.స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర గత నెల రోజులకు పైగా అయ్యప్ప స్వామి మాల ధరించి నిష్ఠ నియమము పాటించి భక్తి శ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసుకున్నారు.అయితే గురువారం వారిని వారి కుటుంబ సభ్యులు బందువులు వచ్చి డ్రమ్స్ మేళ తాళాలలతో ఘనంగా సాగనంపారు.స్వామి వారికి ప్రయాణ సమయంలో ఎలాంటి అవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తిరిగి గమ్యానికి చేరుకోవాలని దేవున్ని ప్రార్థించారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి



పారిశుధ్య పనులు చేయిస్తున్న దృశ్యం

దేవనకొండ, జనవరి 04, మనం న్యూస్: గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి విమల గ్రామ సర్పంచ్ క్రిష్ణవేణి సూచించారు.గురువారం మండల పరిదిలోని నెల్లిబండ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో కాలువలు పూడితీత పనులు పారిశుధ్య పనులు చేయించారు.ఈ సందర్భంగా మల్లిఖార్జున గౌడ్ మాట్లాడుతూ ప్రతి నెలా గ్రామంలోని పారిశుధ్య పనులలో బాగంగా గురువారం గ్రామంలో పారిశుధ్య పనులను చేయించడం జరిగిందన్నారు.అలాగే గ్రామంలోని ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే తమ కుటుంబ సభ్యులకు ఎలాంటి రోగాలు దరి చేరవన్నారు.కావున ప్రతి ఒక్కరు ఈ సూచనలు పాటించి తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి: సిపియం

కొత్తపల్లె, జనవరి 04 (మనం న్యూస్) : గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపియం సింగరాజు పల్లె గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం గుమ్మడాపురంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో నోడల్ అధికారికి వినతి పత్రం అందజేశామని సిపియం మండల కార్యదర్శి ఎన్.స్వాములు, గ్రామ శాఖ కార్యదర్శి దాసు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గంగరేగు వాగు చెరువు నిర్మాణం పూర్తయిన పంట కాల్వలు లేకపోవడం వ ల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. శివపురం ఎత్తిపోతల పథకం క్రింద 4500 ఎకరాలు సంగమేశ్వరం ఎత్తిపోతల ద్వారా 4000 ఎకరాలకు నీటి పారుదల అవకాశం ఉన్నప్పటికి సాగునీరు సరిగా అందడం లేదన్నారు. పంట కాల్వలు కుడా ఏర్పాటు చేయలేదన్నారు. మెట్ట భూములకు కొత్త డిసిలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సింగరాజుపల్లె స్మశానం దగ్గర లోతైన కాల్వ ఉండడం వల్ల శవాలను తీసుకుపోవడానికి ఇబ్బందిగా ఉందని కల్వర్టును నిర్మించాలని అన్నారు. అలాగే గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.



వినతి పత్రం అందజేస్తున్న సిపియం నాయకులు

మునగాల ఎత్తిపోతలకు జీడీపీ నీరు



గూడూరు, జనవరి 04, మనం న్యూస్ః ఆయకట్టు రైతుల పొలాలను కాపాడెందుకు గాజులదిన్నే ప్రాజెక్ట నుండి మునగాల ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్‌కు నీటిపారుదల శాఖ అధికారులు సాగు నీటిని గురువారం విడుదల చేసారు. మునగాల ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు సుంకేసుల డ్యాం నుండి సరఫరా అవుతున్న నీటి పైపులు లీక్‌లు కారణంగా ఆయకుట్ట రైతులకు రావల్సిన సాగు నీరు నిలిచి పోయింది. తద్వారా ఇటీవల గూడూరు, మునగాల, ఆర్ కానపురం రైతులు సాగు నీరు అందించి పంటలను కాపాడవాలని జిల్లా కలెక్టర్ సత్యానారాయణ దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన కలెక్టర్ గాజులదిన్నే నుండి నీటిని విడుదల చాయాలని నీటి పారుదల శాఖ ఎస్‌ఇ రామచంద్రరెడ్డికి ఆదేశాలు ఇవ్వడంతో నీటి విడుదల చర్యలు తీసుకున్నట్లు ఇరిగేషన్ ఇన్‌ప్పెక్టర్ రామేశ్వరెడి, సిబ్బంది తధితరులు తెలిపారు.

అంతరాష్ట్ర వాలీ బాల్ ను ప్రారంభించన జగన్మోహన్‌రెడ్డి

ఎమ్మిగనూరు, 4(మనం న్యూస్) శ్రీ నీలకంతేశ్వర రథోత్సవం సందర్భాంగా ఎర్పాటు చెసిన అంతరాష్ట్ర వాలీ బాల్ టోర్లమెంట్ ను వై,ఎస్.అర్ .సీ.పి, ఎమ్మిగనూరు నియోజక,ఇన్‌చార్జి జగన్మోహన్ రెడ్డి. ప్రారంబించారు. ఆయన మాట్లాడుతూ.. గెలుపు ఒటమి సహజమెనని.గెలుపోందిన వారు .అనందం కోంతసేపు వరకు మా త్రమే ఉంటుంది. ఒటమి ని పోందిన వారు అనుక్షణం తనకు ఎవ్వరు సాటి రాకుడదని.ఎవ్వరు ఉహించని విదంగా గెలవాలని అనునిత్యం గెలుపు వైపే ఎక గ్రతతో ఉంటారన్నారు, ఆటను ఆటగానే చుడాలన్నారు.తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తె మరెన్నో పథకాలను కూడా. ప్రవేశ పెడతామన్నారు.ఈ కార్యా క్రమంలో బుట్ట రంగయ్యా. రియాజ్. శ్రీనువాసు రేడ్డి. సయాద్ చాందు భాషా మహ బూబ్, రామ క్రాష్ణ గౌడు.నజీర్., తదితరులు పాల్గోన్నారు.

సీజనల్ హాస్టల్ ప్రారంభం



విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న తబ్రేష్

ఆత్మకూరు, జనవరి 04 (మనం న్యూస్) : పట్టణంలోని లక్ష్మినగర్‌లో సీజనల్ హాస్టల్‌ను వ్యాపారవేత్త శివపురం తబ్రేష్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాకరించాలని పిల్లల విద్యా వికాసం కోసం సీజనల్ హాస్టళ్ళు తోడ్పడుతాయని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధి కోసం వలస వెళ్ళటం వలన విద్యార్థులు వారాఇ వెంట వెళ్ళి పాఠశాలకు వెళ్ళకుండా స్కూలు మానేస్తున్నారని తెలిపారు. వీరి కొసం సీజనల్ హస్టల్‌ను ప్రారంభించిందని అన్నారు. పేద పిల్లలు తెలివైనవారిని, అంతర్గత సామర్థ్యాలను వెలికి తీసి ఉత్తమ పౌరునిగా తీర్చి దిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్వప్న ఎడ్యుకేషనల్ సోసైటీ అధ్యక్షులు ఎల్.ఎమ్.రవి, ఎమ్.పి.పి.స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వి.బాలస్వామి, 5 వ వార్డు ప్రధానోపాధ్యాయులు రఘుస్వామి, వెంకటాపురం స్కూల్ శ్రీనివాసులు, యుటిఎఫ్ నాయకులు జనార్ధన్ రావు, జాకీర్, ముర్తుజాబి, రమిజా బీ, శివపార్వతులు పాల్గోన్నారు.

అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధే టీడీపీ ధ్యేయం

మేయర్ మదమంచి స్వరూప

అనంతపురం సిటీ, జనవరి 4 మనం న్యూస్: అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధే తెలుగుదేశం ప్రభుత్వం ధ్యేయమని స్థానిక నగర మేయర్ మదమంచి స్వరూప పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నగరంలోని 43, 10, 16, 34వ డివిజన్‌లలో చేపట్టిన 5వ విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమాల్లో మేయర్ పాల్గొన్నారు. ముందుగా సీఎం సందేశాన్ని వినిపించి అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. మూడేళ్ల టీడీపీ పాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గత ఐదేళ్ల పాలనలో గత పాలకులు నగరాభివృద్ధిపై దృష్టి సాధించిన పాపాన పోలేదన్నారు. అలాంటిది తమ టీడీపీ ప్రభుత్వం పచ్చగా నగరాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నారు. ఈ విషయం నగరంలోని ఏ కాల నీకెళ్లినా తాము చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుందన్నారు. స్మార్ట్ సిటీకి తగ్గట్టుగా నగరమంతా ఎల్ఈడీ విద్యుత్‌కాంతులు, 323 కిలోమీటర్ల మేర అంతర్గత తాగునీటి పైప్‌లైన్‌ను ఏర్పాటు, మట్టిరోడ్డులను కనుమరుగు చేసి అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు, మురుగ కాలువలు, హైమాస్ లైట్లతోపాటు అన్ని డివిజన్లలో ఉద్యానవనాల ఆధునీకరణ చేశామన్నారు. సంక్షేమం దృష్ట్యా కొత్త పింఛన్లు, అందరికీ రేషన్ కార్డులు, ప్రతి ఒక్కరికీ రూ.15కే చంద్రన్న బీమా, అందరికి హౌసింగ్ కింద ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రధాన పండుగలకు చంద్రన్న కానుకలు ఇలా ఎన్నో ప్రభుత్వ ఫలాలను ప్రజల కు అందించడమే లక్ష్యంగా తాము కృషి చేస్తు న్నామని పేర్కొన్నారు. నగర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అర్హులై ఉండి ఇప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారిని జన్మభూమి సభల్లో గుర్తించి ప్రభుత్వ ఫలాలు అందజేస్తామని హామీనిచ్చారు. పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ జన్మభూమి సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్య క్రమాలలో ఉప మేయర్ గంపన్న, అర్బన్ బ్యాం కు అధ్యక్షులు జేఎల్ మురళి, కార్పొరేటర్లు నసీ మా, మల్లికార్జున, దుర్గేష్, సుదర్శన్, లోక్‌నాథ్, చంద్రశేఖరయ్యలతోపాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, పార్టీ నేతలు, జన్మభూమి కమిటీ సభ్యులు, విద్యార్థులతోపాటు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు ఇస్తున్న దృశ్యం

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల కృషి మరువలేము!

టీడీపీ నాయకులు

అమరాపురం, జనవరి 04, మనం న్యూస్: మండల పరిధిలోని బసవనపల్లి గ్రామంలోని మూడో రోజు జన్మభూమి– మా ఊరు కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ శివలింగమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పార్టీ కన్వీనర్ శివరుద్రప్ప, జెడ్పీటీసీ రత్నమ్మ నరసింహమూర్తిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందున్నారు. రాష్ట్ర లోటు బడ్జెట్‌లో ఉన్న ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. జిల్లాలోని మడకశిర నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల కృషి వల్ల మడకశిర ప్రాంత ప్రజలకు సంక్షేమ ఫలాలు చేకూరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడీ సిరికల్చర్ సుబ్బరామయ్య, స్పెషల్ ఆఫీసర్ రమేశ్వర్, ఎంపీడీఓ రామారావు, తహశీల్దార్ ఓబన్న, డాక్టర్ అశ్విన్ చంద్, విద్యుత్ ఏఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జున, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రొళ్ల మండలంలో... మండలంలోని గుడ్డగుర్కి పంచాయితీలో సర్పంచ్ వెంకటేశ్ ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు నుంచి అందిన అర్జీలు పరిష్కరిస్తామన్నారు. జెడ్పీటీసీ పాండురంగప్ప మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వం నుండి ఇళ్లు, పింఛన్లు, కొత్తగా మంజూరవుతున్నట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సన్న తిమ్మప్ప, జిల్లా ప్రచార కార్యదర్శి రవిభూషన్, ఎంపీపీ రాజన్న, మంజునాథ్, మాజీ ఎంపీపీ పాండురంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మంపల్లిలో నాకాబందీ

యల్లనూరు , జనవరి 5, మనం న్యూస్: మండలంలోని తిమ్మంపల్లి గ్రామంలో ఫ్యాక్షన్ జోన్ ఎస్ఐ రాగి రామయ్య ఆధ్వర్యంలో నాఖాబందీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని నాయకులు, రౌడీషీటర్లు, సమస్యాత్మకమైన వ్యక్తుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన రహదారుల్లో పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈయన వెంట యల్లనూరు ఎస్ఐ గంగా ధర్ సిబ్బంది ఉన్నారు.

జన్మభూమిలో పాల్గొన్న ఎమ్మెల్యే

కదిరి జనవరి 04 (మనం న్యూస్): పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో ఐదవ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఆరవ వార్డులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చాంద్‌బాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమ పథకాలు అంధించడమే చంద్రబాబు లక్ష్యం అన్నారు. అర్హులైన లబ్దిదారులకు రేషన్‌కార్డులు, ఆరోగ్య భీమా కార్డులు, సంక్రాంతి సంబరాల కానుకలు అందజేసారు. అనంతరం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక స్త్రీమంతాలలో గర్భిణీలకు ఆశీర్వదించి పండ్లు, స్వీట్లు, పసుపు, కుంకుమలు అంద జేసారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రమీళ, కౌన్సిలర్లు కిన్నెర కళ్యాణ్, జగన్, యస్.సి. కార్పోరేషన్ డైరెక్టర్ దేవానంద్, నాయకులు యస్.యం.డి. ఇస్మాయిల్, ఆల్ఫా ముస్తఫా, సి.ఎస్.డీ.టి. క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


పసుపు, కుంకుమ, పండ్లు, స్వీట్లు అందిస్తున్న కమిషనర్ ప్రమీళ, ఎమ్మెల్యే


సామూహిక స్త్రీమంతాల కార్యక్రమంలో గర్భిణీలతో ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష

అభివృద్ధి ఫలాలు అందరికీ చెందాలన్నదే

జన్మభూమి లక్ష్యం

గాండ్లపెంట జనవరి 04 (మనం న్యూస్) : గాండ్లపెంట మండలం, కటారుపల్లి మేజర్ పంచాయితీలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష పాల్గొన్నారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని పండుగల నిర్వహిస్తోంది. ప్రజలు తమ సమస్యలను జన్మభూమి కార్యక్రమంలో తెలుపుకొని పరిష్కారాన్ని పొందవలసిన దిగ ప్రజలకు విన్నవించారు. జన్మభూమి కార్యక్రమం అనంతరం కటారుపల్లిలోని అంగన్‌వాడి సెంటర్‌లో సామూహిక స్త్రీమంతాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు పండ్లు, తాంబూలాలు ఇచ్చారు. అంగన్‌వాడి వర్కర్‌లు పౌష్టికాహారాన్ని అంధిస్తున్నారా అని అడిగారు. కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్ వైజర్ గంగులమ్మ, అంగన్‌వాడి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జేసీ

యాడికి, జనవరి 4, మనం న్యూస్: మండల కేంద్రంలో గురువారం తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి రైతు రథం పథకం కింద రాయితీపై వచ్చిన ట్రాక్టర్లను అందజేశారు. రైతులకు ప్రవేశపెట్టిన రైతు రథం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి లీలావసుంధర, ఎంపీపీ వేలూరు రంగయ్య, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


ట్రాక్టర్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి